కలం నిఘా
WWW.KALAMNIGHA.COM
తెలుగు దినపత్రిక
హైదరాబాద్ ఆదివారం 23 మార్చి 2025
సంపుటి: 14, సంచిక: 350 పేజీలు 8, వెల: 4.00
Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam

## రాష్ట్ర వ్యాప్తంగా దావత్ ఏ ఇఫ్తార్

నిధులకు కొరత లేదన్న డిప్యూటీ సీఎం



2



## జైలు నుంచి విడుదలైన పోసాని

2



# దక్షిణాదిపై నార్త్... పెత్తనం చెల్లదు

### దక్షిణాది దెబ్బతీసేందుకు కేంద్రం కుట్ర

- ఆమోదయోగ్యం కాని డీలిమిటేషన్ వద్దు
- సీట్ల పెంపు లేకుండా డీలిమిటేషన్ చేయాలి
- ఆర్థికంగానూ దక్షిణాదికి కేంద్రం మొండిచేయి
- చెన్నై సమావేశంలో సీఎం రేవంత్ విమర్శలు

చెన్నై మార్చి22 (నిఘా న్యూస్) డీలిమిటేషన్ ఇప్పుడు దేశ వ్యాప్తంగా హాట్ టాపిక్ గా మారింది. ఎక్కడ విన్నా డీలిమిటేషన్ గురించే చర్చ నడుస్తోంది. ఈ నేపథ్యంలో తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే.స్టాలిన్ సారథ్యంలో డీలిమిటేషన్‌పై చెన్నైలోని ఐటీసీ ఛోళా హోటల్‌లో దక్షిణాది రాష్ట్రాల సీఎంలు, విపక్షనేతలు సమావేశం అయ్యారు. దీంతో రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనతో దక్షిణాది రాష్ట్రాలకు వాటిల్లే నష్టంపై ఈ సమావేశంలో చర్చించారు. ఈ సమావేశానికి హాజరైన సీఎం రేవంత్ రెడ్డి డీలిమిటేషన్ పై కీలక వ్యాఖ్యలు చేశారు. కేంద్రం ప్రతిపాదించిన డీలిమిటేషన్‌ను వ్యతిరేకిస్తున్నామని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. జనాభాప్రాతిపదికన ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదని అన్నారు. దక్షిణాది ప్రాతినిధ్యం తగ్గించే ప్రయత్నాలను అడ్డుకోవాల్సి ఉందన్నారు. పన్నుల రూపంలో కేంద్రానికి రాష్ట్రాలు భారీగా చెల్లిస్తున్నా. తక్కువ మొత్తంలోనే తిరిగి పొందుతున్నామని పేర్కొన్నారు. లోక్‌సభ ..మిగతా 2లో

## కోడిగుడ్డుపై ఈకలు పీకడం అంటే ఇదే!

### డీ లిమిటేషన్ వలన తమిళనాడుకు నష్టమే జరుగుతుంది

ఎన్నికల్లో డీఎంకె ఓడిపోతుందనే ఆరోపణలు

కేంద్ర మంత్రి బండి సంజయ్



న్యూఢిల్లీ మార్చ్ 22 (నిఘా న్యూస్) తమిళనాడు ఎన్నికలలో డీఎంకే పార్టీ ఓడిపోబోతుందని అందుకే డీలిమిటేషన్‌పై ఆరోపణలు చేస్తున్నారంటూ బీజేపీ ఎంపీ ధర్మపురి అరవింద్ వ్యాఖ్యానించారు. శనివారం ఆయన ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ జనాభా ప్రాతిపదికన దక్షిణ భారత దేశం వెనుకబడి పోతుందంటున్నారు. దక్షిణాది రాష్ట్రాలకు నష్టమని మాట్లాడుతున్నారు. డీలిమిటేషన్ వలన తమిళనాడుకు కొద్దీమేర మాత్రమే నష్టం జరుగుతుంది. తమిళనాడు మినహా దేశంలో, ఏ దక్షిణాది రాష్ట్రాలకు నష్టం జరగదని అరవింద్ పేర్కొన్నారు. “తమిళనాడు రాష్ట్ర అంశాన్ని మాత్రమే బూచిగా చూపి దక్షిణాదికేదో జరుగుతున్నట్టు స్టాలిన్ ప్రచారం చేస్తున్నారు. కోడిగుడ్డు మీద ఈకలు పీకడం అంటారు. 1971 దేశ జనాభా 41 కోట్లు ఉంటే, ఇప్పుడు సుమారు 140 కోట్లకు పెరిగింది. దేశంలో ముస్లిం జనాభా ఏడువందల శాతం పెరిగింది. హిందువుల జనాభా 300 శాతం పెరిగింది, అసలు సమస్య ఉత్తరాది దక్షిణాది రాష్ట్రాలు ..మిగతా 2లో

## ప్రధాని మోడీకి జగన్ లేఖ



దక్షిణాదిలో సీట్లు తగ్గకుండా చూడాలని విజ్ఞప్తి

2

## మంద బలంతో ప్రజాస్వామ్యాన్ని నడపలేరు



హైదరాబాద్ మార్చి 22(నిఘా న్యూస్) కేంద్రం ప్రభుత్వం ఎప్పటి నుంచో కక్షపూరిత ధోరణితో దక్షిణాది రాష్ట్రాలపై అవలంబిస్తుందని మాజీమంత్రి కేటీఆర్ అన్నారు. ప్రజాస్వామ్యం మందబలం ఆధారంగా నడవరాదని పేర్కొన్నారు. చెన్నైలో జరిగిన దక్షిణ భారతదేశ రాష్ట్రాల పార్టీల సమావేశానికి కేటీఆర్ హాజరై మాట్లాడారు. కేసీఆర్ ఆధ్వర్యంలో 14ఏండ్ల పాటు తెలంగాణ ఉద్యమం నడిపించారని గుర్తు చేశారు. 14 ..మిగతా 2లో

## అందరూ ఒక్కో కేసీఆర్‌లా తయారు కావాలి



తెలంగాణలో ఒంటరిగానే పోటీ చేసి గెలుస్తాం

ఎపిలో కూటమి వల్లనే బాబు విజయం

కోరుకంటి చందర్ బృందాన్ని అభినందించిన కేసీఆర్

గజ్వెల్ మార్చి22 (నిఘా న్యూస్) రాబోయే రోజుల్లో అధికారం మళ్లీ బీఆర్‌ఎస్‌దే అని పార్టీ అధినేత, తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తేల్చిచెప్పారు. రాష్ట్రంలో సింగిల్‌గానే మళ్లీ అధికారంలోకి వస్తామని కేసీఆర్ స్పష్టం చేశారు . 'గోదావరి కన్నీటి గోస' పేరుతో గోదావరి నది నుంచి కొండపోచమ్మ సాగర్ వరకు మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పాదయాత్ర నిర్వహించి శనివారం మధ్యాహ్నం ఎర్రవెల్లిలోని కేసీఆర్ వ్యవసాయ ..మిగతా 2లో

## కోమటిరెడ్డిపై సభాహక్కుల ఉల్లంఘన నోటీసు

స్పీకర్‌కు అందజేసిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు



హైదరాబాద్ మార్చి 22 (నిఘా న్యూస్) తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిపై బీఆర్ఎస్ సభాహక్కుల ఉల్లంఘన నోటీసు ఇచ్చింది. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను కలిసి కోమటిరెడ్డిపై హరీశ్ రావు, ఇతర బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ప్రివిలేజ్ నోటీస్ ఇచ్చారు. సభలో రోడ్ల అభివృద్ధిపై కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అసత్యాలు చెప్పారని, చర్యలు తీసుకోవాలని స్పీకర్ ను కోరారు. శాసన సభ ప్రశ్నోత్తరాల సమయంలో రోడ్లు, భవనాల శాఖకు సంబంధించిన ప్రశ్నకు సంబంధించి కోమటి రెడ్డి ఇచ్చిన సమాధానం సభను తప్పుదోవ పట్టించే విధంగా ఉందని స్పీకర్ కు చెప్పారు. బీఆర్ఎస్ పాలనలో సీఆర్ఎస్ నిధులు రాలేదని, నల్లగొండ నియోజకవర్గ రోడ్లకు నిధులు కేటాయించలేదని, ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్ కు ఎస్క్రో అకౌంట్ తెరవలేదని కోమటి రెడ్డి ఇచ్చిన సమాధానం పూర్తిగా అవాస్తవమని అన్నారు. స్పీకర్ కు ఇందుకు సంబంధించిన ..మిగతా 2లో

## త్వరలోనే దేవాలయాలకు పాలక మండళ్లు

### వ్యవసాయ మార్కెట్ కమిటీలపైనా దృష్టి

కసరత్తు చేస్తున్న టీడీపీ అధినేత చంద్రబాబు



అమరావతి మార్చి22(నిఘా న్యూస్) ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటికే రెండు దఫాలుగా నామినేటెడ్ పోస్టులు భర్తీ చేసింది. కూటమిలో భాగస్వాములైన తెలుగుదేశం, జనసేన, బీజేపీ నేతలకు వివిధ నామినేటెడ్ పోస్టులు కట్టబెట్టారు..ఇక, మూడో జాబితాలో మరికొన్ని కీలక పోస్టులను భర్తీ చేసేందుకు కసరత్తు చేస్తోంది సర్కార్.. దేవాలయాల పాలక మండళ్లపై కసరత్తు పూర్తి చేశారు.. 222 మార్కెట్ యార్డ్ కమిటీల జాబితా సిద్ధం అవుతోందని సమాచారం. ఛైర్మన్ పదవులకు 2 నుంచి ..మిగతా 2లో



## అటకెక్కిన మేకిన్ ఇండియా

తయారీ రంగం పూర్తిగా నిర్వీర్యం

ఎక్స్‌లో కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే విమర్శలు

న్యూఢిల్లీ మార్చ్ 22 (నిఘా న్యూస్) మేక్ ఇన్ ఇండియా పథకం కేవలం పబ్లిసిటీ కోసమేనని మోడీ ప్రభుత్వాన్ని లక్ష్యంగా చేసుకుని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆరోపించారు. భారత్‌ని ప్రపంచ తయారీ కేంద్రంగా మారుస్తామన్న హావిరీ బిజెపి ఇప్పటికీ నెరవేర్చలేదని ..మిగతా 2లో

## విశాఖ మేయర్‌పై అవిశ్వాసం



కలెక్టర్‌కు వినతి పత్రం అందజేసిన కూటమి నేతలు

2

## కాంగ్రెస్‌లో చేరిన... బీఆర్ఎస్ ఎమ్మెల్యేల పరేషాన్

ముఖ్యమంత్రి కలిస్తే పార్టీ మారుతారన్న ఊహలు నిజం కాదు

కాంగ్రెస్‌లో ఇమడ లేకపోతున్న ఎమ్మెల్యేలు

72 ఏళ్ల వయసులో పార్టీ మారలేనన్న మల్లారెడ్డి



2



## జైలు నుంచి విడుదలైన పోసాని

గుంటూరు మార్చ్ 22 (నిఘా న్యూస్) వైకాపా నేత, సినీ నటుడు పోసాని కృష్ణమురళి గుంటూరు జిల్లా జైలు నుంచి విడుదలయ్యారు. పోసాని కృష్ణమురళికి షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేస్తూ గుంటూరు ఆరో అదనపు జూనియర్ సివిల్ కోర్టు ఇన్‌ఛార్జి జడ్జి జి.స్పందన శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే గుంటూరు జిల్లా జైలు నుంచి అధికారులు పోసానిని విడుదల చేశారు.సీఎం చంద్రబాబు ఫొటోలను మార్ఫింగ్ చేసి, ఆయనతో పాటు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌ను కూడా దుర్భాషలాడుతూ పోసాని గతంలో తీవ్ర వ్యాఖ్యలు చేశారు. దీనిపై సీఐడీ పోలీసులు ఆయనపై క్రిమినల్ కేసు నమోదు చేశారు. కర్నూలు జైలు నుంచి పీటీ వారెంట్‌పై తీసుకువచ్చి గుంటూరు కోర్టులో హాజరుపరచగా న్యాయమూర్తి రిమాండ్ విధించారు. అప్పటి నుంచి ఇక్కడి జిల్లా జైల్లో ఉన్న పోసాని పిటిషన్ దాఖలు చేయడంతో జడ్జి బెయిల్ మంజూరు చేశారు. రూ.2 లక్షల విలువతో ఇద్దరు వ్యక్తులు జామీను ఇవ్వాలని, జైలు నుంచి విడుదలైన అనంతరం దేశం విడిచి వెళ్లరాదని, కేసు గురించి ఎక్కడా ప్రకటనలు చేయరాదని షరతులు విధించారు. నాలుగు వారాలపాటు ప్రతి మంగళ, గురువారాల్లో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల్లోపు మంగళగిరిలోని సీఐడీ పోలీస్‌స్టేషన్‌లో హాజరుకావాలని తెలిపారు. సాక్షులపై ఎలాంటి ప్రభావం చూపరాదని, కేసు దర్యాప్తునకు సహకరించాలని ఆదేశించారు.

## కోమటిరెడ్డిపై సభాహక్కుల ఉల్లంఘన నోటీసు

మొదటి పేజీ తరువాయి...

ఆధారాలను సమర్పించారు. వెంటనే కోమటి రెడ్డిపై సభా హక్కుల ఉల్లంఘన నోటీసును అనుమతించాలని కోరారు. కాగా, తెలంగాణ రాష్ట్రంలో రోడ్ల నిర్మాణం గురించి సభలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పలు వివరాలు తెలిపిన విషయం తెలిసిందే. శాసనసభలో మాజీ మంత్రి హరీశ్ రావు అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానమిచ్చారు. కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఇచ్చిన సమాధానంపై బీఆర్ఎస్ అభ్యంతరాలు తెలుపుతోంది.

## అటకెక్కిన మేకిన్ ఇండియా

మొదటి పేజీ తరువాయి...

ఆయన ఆరోపించారు. '2014లో భారత్‌ని గ్లోబల్ మాన్యుఫ్యాక్చరింగ్ హబ్‌గా తయారుచేస్తానని 10 హామీలిచ్చింది. వాటిల్లో బిజెపి ఏవీ నెరవేర్చలేదు. బిజెపి మేక్ ఇన్ ఇండియా అనే స్కీమ్‌ని డెలివరీ కంటే ప్రచారానికే ప్రాధాన్యతనిస్తుందనడానికి ఒక క్లాసిక్ ఉదాహరణ' అని ఖర్గే ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. మోడీ హయాంలోనే భారత్ తయారీ రంగంలో ఉపాధి, తయారీ వాటా మరింత దిగజారిందని ఖర్గే విమర్శించారు. పిఎస్‌యులు అమ్ముడవుతున్నాయి. ఎంఎస్‌ఎంఇలు ఇబ్బందులెదుర్కొంటున్నాయి. అధికార యంత్రాంగంలో అడ్డంకులు నిత్యకృత్యంగా మారాయి. భారతీయ ఎంటర్‌ప్రెన్యూర్స్ విదేశాలకు వెళ్లి అక్కడ కంపెనీలు ఏర్పాటు చేస్తున్నారు. దీంతో ఎగుమతులు పతనమవుతున్నాయి అని ఖర్గే ఆరోపించారు. గుర్తించిన 14 ప్రభుత్వ రంగాల్ని ప్రయివేటీకరణ చేసిన తర్వాత 12 రంగాలు ముందుకు సాగడంలో విఫలమైన తర్వాత కూడా.. 1.97 లక్షల కోట్ల విలువైన పిఎల్‌ఐ (పోస్టల్ లైఫ్ ఇన్సురెన్స్)ని ప్రయివేటీకరణకే ప్రభుత్వం మొగ్గుచూపుతుందా దీనికి సంబంధించి ఫేజ్ 1 ముగించిందా, గత 50 ఏళ్లలో లేనంతగా భారత్ ఎగుమతుల వాటా ఇప్పుడెందుకు కనిష్టస్థాయికి పడిపోయిందని ఖర్గే మోడీ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. యుపిఎ హయాంలో చరిత్రలో గుర్తుండిపోయే విధంగా భారత్ వేగంగా అభివృద్ధి చెందిదనేది వాస్తవం. నిజమైన ఆత్మనిర్భర్ భారత్ కాంగ్రెస్ హయాంలోనే ఉందని మోడీ గ్రహించొచ్చు అని ఖర్గే ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన పలు వీడియా నివేదికలను కూడా పోస్టుకు జత చేశారు.

## మంద బలంతో ప్రజాస్వామ్యాన్ని నడపలేరు

మొదటి పేజీ తరువాయి...

సంవత్సరాల అనంతరం తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చుకున్నామని పేర్కొన్నారు. తమిళనాడు ప్రజలనుంచి అనేక అంశాలు స్ఫూర్తి తీసుకుంటామని తెలిపారు. అస్తిత్వం, హక్కుల కోసం కొట్లాడడంలో తమిళనాడు స్ఫూర్తిని చ్చిందన్నారు. ద్రవిడ ఉద్యమం సమైక్య దేశంలో తమ హక్కులు సాధించడానికి రాష్ట్రాలకు ఒక దిక్సూచీ లెక్క పని చేస్తుందన్నారు. డీలిమిటేషన్ వల్ల అనేక నష్టాలు, కేంద్ర ప్రభుత్వ వివక్షపూరిత విధానాలతో దక్షిణాది రాష్ట్రాలకు అనేక నష్టాలు కలుగుతాయని స్పష్టంచేశారు. మనమంతా ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థలో ఉన్నామని, ప్రజాస్వామ్యం మందబలం ఆధారంగా నడవరాదు అని పేర్కొన్నారు. దేశానికి 36 శాతం జీడీపీలో భాగస్వామ్యం ఉన్న దక్షిణాది రాష్ట్రాలు నష్టపోతున్నాయని పేర్కొన్నారు. డీలిమిటేషన్ కేవలం పార్లమెంట్ ప్రాతినిధ్యం తగ్గడమే కాదు. ఆర్థికపరమైన నిధుల కేటాయింపుల్లో తీవ్రమైన నష్టం జరిగే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తంచేశారు. మొదటి నుంచి దక్షిణాది రాష్ట్రాలపై కేంద్రం వివక్ష చూపుతుందన్నారు. ఎన్డీఏ పాలనలో దక్షిణాది రాష్ట్రాలపై వివక్ష మరింత పెరిగిందన్నారు. వివక్షను కొనసాగించేందుకు డీలిమిటేషన్ అంశాన్ని ముందుకు తీసుకొస్తుందన్నారు. బుల్లెట్ రైలు వంటి ప్రాజెక్టులను ఉత్తరాదికే పరిమితం చేయడం ఒక ఉదాహరణ అని జనాభా దామాషా ప్రకారం డీలిమిటేషన్ జరిగితేనే దేశ సమాఖ్య స్ఫూర్తికే విఘాతం కలుగుతుందని కేటీఆర్ పేర్కొన్నారు.

## కోడిగుడ్డుపై ఈకలు పీకడం అంటే ఇదే!

మొదటి పేజీ తరువాయి...

కాదు. దేశంలో ముస్లింల సంఖ్య పెరగడమే" అంటూ అరవింద్ వ్యాఖ్యానించారు.

"ఈ సమస్యను పరిష్కరించేందుకు కామన్ సివిల్ కోడ్, ఎన్ఆర్‌సీకి సపోర్ట్ చేస్తారా. స్టాలిన్, ఉదయ్ నిధి స్టాలిన్ లాంటి దుర్మార్గులు ఏ కమ్యూనిటీలో ఉండకూడదు. తెలంగాణలో 80 శాతం మైనార్టీలను బీసీల్లో కలిపారు. మేం అధికారంలోకి వచ్చాక బీసీల నుంచి మైనారిటీలను తొలగిస్తాం. మతపరమైన రిజర్వేషన్లు అమలు చేయం అని అరవింద్ చెప్పారు.

# దక్షిణాదిపై నార్త్ పెత్తనం చెల్లదు

మొదటి పేజీ తరువాయి...

నియోజకవర్గాల పునర్విభజనలో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరగనుందన్న విషయమై చర్చించేందుకు డీఎంకే ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అఖిలపక్ష సమావేశానికి రేవంత్‌రెడ్డి హాజరై మాట్లాడారు. తెలంగాణలో వేగవంతమైన ఆర్థిక అభివృద్ధిని సాధించాం. జీఎస్‌డీపీ, తలసరి ఆదాయంలోనూ వృద్ధి సాధించాం. తెలంగాణలో సుపరిపాలనతో పాటు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నాం. పన్నుల రూపంలో కేంద్రానికి భారీగా చెల్లిస్తున్నా. తక్కువ మొత్తంలో తిరిగి పొందుతున్నాం. రూపాయి చెల్లిస్తే తమిళనాడుకు 26 పైసలు తిరిగొస్తున్నాయి. కర్ణాటకకు 16 పైసలు, తెలంగాణకు 42 పైసలు, కేరళకు 49 పైసలు మాత్రమే లభిస్తున్నాయి. కానీ, బిహార్ మాత్రం రూపాయికి రూ.6.06 పొందుతోంది. యూపీకి రూ.2.03, మధ్యప్రదేశ్‌కు రూ.1.73 మేర లభిస్తోందని రేవంత్‌రెడ్డి వివరించారు. ఆర్థికంగా,రాజకీయంగా రాణిస్తున్న రాష్ట్రాలకు రాజకీయ పరిమితులు విఘాతం సృష్టిస్తాయి. డీలిమిటేషన్. రాష్ట్రాల మధ్య రాజకీయ అసమానత్వం తీసుకువస్తుంది. పారదర్శకంగా లేని ఈ విధానంపై భాజపాను కట్టడి చేయాల్సి ఉందని హెచ్చరించారు. లోక్‌సభ సీట్లు పెంచవద్దు. రాష్ట్రాల్లో అంతర్గత డీలిమిటేషన్ చేపట్టాలి. 1976లో లోక్‌సభ సీట్లు పెంచకుండానే డీలిమిటేషన్ చేపట్టారు. ప్రధాని మోదీ కూడా లోక్‌సభ సీట్లు పెంచకుండా దీనిని చేపట్టాలని రేవంత్ కోరారు. కేంద్రం ప్రతిపాదించిన డీలిమిటేషన్‌ను వ్యతిరేకిస్తున్నామని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. దీనివల్ల కలిగే విపరిణామాలను చర్చించాల్సి ఉందన్నారు. న్యాయబద్ధం కానీ డీ లిమిటేషన్ పై మనం బీజేపీని అడ్డుకోవాలి. ఇది రాజకీయ అసమానతలకు దారి తీస్తుంది. వాజ్ పేయి కూడా లోక్ సభ సీట్లు పెంచకుండానే డీలిమిటేషన్ చేశారు. నరేంద్ర మోడీ కూడా అదే పని చేయాలి.లోక్ సభ సీట్లు పెంచకూడదు. జనాభా ప్రతిపదికన నియోజకవర్గ పునర్విభజన దక్షిణాది అంగీకరించదు. దక్షిణాదిలో




కుటుంబ నియంత్రణను సమర్థంగా అమలు చేశామని అన్నారు.ఉత్తరాది రాష్ట్రాల్లో కుటుంబ నియంత్రణ అమలు కాలేదు. ఆర్థిక అభివృద్ధి, జీడీపీ, ఉద్యోగ కల్పనలో దక్షిణాది ముందుంది.దేశానికి దక్షిణాది ఇచ్చేది ఎక్కువ. మనకు తిరిగి వచ్చేది తక్కువ.డీలిమిటేషన్ రాజకీయంగా దక్షిణాదిని పరిమితం చేస్తుంది. బాగా పని చేసిన మనకు శిక్ష వేస్తారా అని సీఎం రేవంత్ కేంద్రాన్ని ప్రశ్నించారు.



## అందరూ ఒక్కో కేసీఆర్‌లా తయారు కావాలి

మొదటి పేజీ తరువాయి...

క్షేత్రానికి చేరుకున్నారు. వ్యవసాయ క్షేత్రంలో కోరుకంటి చందర్ పాదయాత్ర బృందంతో కేసీఆర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. బెల్లం ఉన్న దగ్గరకే ఈగలు వస్తాయి. తెలంగాణను దోచుకోవడానికి కొందరు సిద్ధంగా ఉన్నారు. పదేళ్లు తెలంగాణలో ఎలాంటి ఇబ్బందులు లేవు. తెలంగాణ ఇప్పుడు సమస్యల వలయంలో చిక్కుకుంది. తెలంగాణ కోసం ఎప్పటి-కై-నా పోరాడేది బీఆర్ఎస్ మాత్రమే. తెలంగాణ హక్కుల కోసం పోరాడాలి. అందరూ ఒక్కో కేసీఆర్‌లా తయారు కావాలి అని కేసీఆర్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ నోటికొచ్చిన హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చింది. కానీ ఒక్క హామీ కూడా నెరవేర్చడం లేదు. మేనిఫెస్టోలో పెట్టనున్న రైతుబంధు, కల్యాణ లక్ష్మీ ఇచ్చిన ఘనత బీఆర్ఎస్‌దే. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలి అని కేసీఆర్ సూచించారు. ఏపీలో కూటమి లేకుంటే చంద్రబాబు గెలిచేవాడు కాదు. బలవంతంగా మనల్ని ఆంధ్రాలో కలిపారు. ఈ నేలపై ఎవరు శాశ్వతం కాదు. ఆనాడు మోడీ నా మెడపై కత్తి పెట్టినా తెలంగాణ కోసం నేను ఎక్కడ వెనకడుగు వేయలేదు. తెలంగాణ కోసం ఎప్పటికైనా పోరాడేది బీఆర్ఎస్ మాత్రమే. రామగుండం లో గెలిచిన ఎమ్మెల్యే ఓ సన్నాసి. తెలంగాణని ఆనాడు ఇందిరాగాంధీ మోసం చేసిందని కేసీఆర్ ధ్వజమెత్తారు. తెలంగాణను దోచుకోవడానికి కొందరు సిద్ధంగా ఉన్నారని వ్యాఖ్యానించారు. పదేళ్ల పాలనలో ఎలాంటి ఇబ్బందులు లేవని.. ఇప్పుడు రాష్ట్రం సమస్యల వలయంలో చిక్కుకుందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ కోసం ఎప్పటికైనా పోరాడేది భారాస మాత్రమేనని పేర్కొన్నారు. అందరూ ఒక్కో కేసీఆర్‌ల తయారు కావాలన్నారు. కాంగ్రెస్ నోటికొచ్చిన హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని నేతలకు దిశానిర్దేశం చేశారు.

## ప్రధాని మోడీకి జగన్ లేఖ

### దక్షిణాదిలో సీట్లు తగ్గకుండా చూడాలని విజ్ఞప్తి



అమరావతి మార్చి 22(నిఘా న్యూస్) డీలిమిటేషన్ పై ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ లేఖ రాశారు. దక్షణాది రాష్ట్రాలకు సీట్ల సంఖ్యలో తగ్గింపు లేకుండా చూడాలని లేఖలో ప్రధానిని కోరారు. 2026లో జరిగే డీలిమిటేషన్ పై దక్షిణాది రాష్ట్రాల్లో ఆందోళన ఉంది. తమ రాష్ట్రాల్లో నియోజకవర్గాలు తగ్గుతాయనే చర్చ ఆందోళన కలిగిస్తోంది.. గత 15 ఏళ్లలో దక్షిణాది రాష్ట్రాల్లో జనాభా తగ్గింది.గతంలో కేంద్రం ఇచ్చిన జనాభా నియంత్రణ పిలుపు మేరకు ఈ తగ్గుదల కనిపించింది. ఇప్పుడు జనాభా లెక్కల ప్రకారం డిలిమినేషన్ చేస్తే దక్షిణాది రాష్ట్రాలకు భాగస్వామ్యం తగ్గుతుంది.అందుకే జనాభా లెక్కల ప్రకారం ఈ డీ లిమిటేషన్ లేకుండా చూడాలి అని వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చెప్పుకొచ్చారు. అయితే, పార్లమెంటులో తీసుకునే విధాన నిర్ణయాలలో అన్ని రాష్ట్రాలకు సమాన భాగస్వామ్యం కల్పించేలా ఉండాలి అని వైఎస్ జగన్ పేర్కొన్నారు. అందుకే దక్షిణాదిన సీట్ల తగ్గింపు లేకుండా చూడాలని చెప్పారు. ఇక, అప్పుడే జాతీయ విధాన రూపకల్పనలో అన్ని రాష్ట్రాలకు సరైన భాగస్వామ్యం ఉంటుందని తెలిపారు. ఈ కోణంలో ఆలోచించి డీలిమిటేషన్ చేపట్టాలని కోరుకుంటున్నాను అని జగన్ లేఖలో వెల్లడించారు.



## విశాఖ మేయర్‌పై అవిశ్వాసం

### కలెక్టర్‌కు వినతి పత్రం అందజేసిన కూటమి నేతలు

విశాఖపట్నం మార్చ్ 22 (నిఘా న్యూస్) విశాఖ మేయర్‌పై అవిశ్వాస తీర్మానం పెట్టేందుకు కూటమి సభ్యులు సిద్ధం అవుతున్నారు. ఈ మేరకు కూటమి నేతలు పీలా శ్రీనివాసరావు, వెలగపూడి, గణబాబు, గండి బాబ్జి, మరికొంత మంది నేతలు శనివారం జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతి పత్రం అందించారు. ఇటీవలే వైకాపాకు చెందిన ఆరుగురు కార్పొరేటర్లు తెదేపాలో చేరిన విషయం తెలిసిందే. నాలుగేళ్ల పాటు మేయర్‌పై అవిశ్వాసం ప్రవేశ పెట్టకూడదన్న చట్టం అమల్లో ఉండటంతో, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా ఇప్పటివరకు అవిశ్వాసం పెట్టలేదు. మార్చి 18తో నాలుగేళ్ల కాలపరిమితి పూర్తవనున్న నేపథ్యంలో మహా విశాఖ నగర పాలక సంస్థ 'మేయర్' పీఠం దక్కించుకోవడానికి కూటమి నేతలు పావులు కదుపుతున్నారు. ఈ క్రమంలోనే జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతి పత్రం అందించారు.

## రాష్ట్ర వ్యాప్తంగా దావత్ ఏ ఇఫ్తార్

### నిధులకు కొరత లేదన్న డిప్యూటి సీఎం

హైదరాబాద్ మార్చి 22(నిఘా న్యూస్) దావత్ ఏ ఇఫ్తార్ ను రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అధికారులను ఆదేశించారు. శనివారం అసెంబ్లీ సమావేశ మందిరంలో ఇఫ్తార్ విందు, రంజాన్ పండుగ ఏర్పాట్లను ఆయన మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీతో కలిసి సవిరీక్షించారు. ప్రతి సంవత్సరం ఆనవాయితీగా నిర్వహించే ఈ కార్యక్రమాలకు ఎలాంటి నిధుల కొరత లేదని డిప్యూటీ సీఎం తెలిపారు. ఆహారంలో నాణ్యత, ప్రోటోకాల్, సౌకర్యాల కల్పనలో అధికారులు ఎలాంటి రాజీ పడాల్సిన అవసరం లేదని డిప్యూటీ సీఎం తెలిపారు. ఏర్పాట్లలో అధికారులు ఏమాత్రం అశ్రద్ధ వహించరాదని, చిన్న పొరపాటుకు అవకాశం లేకుండా చూడాలని డిప్యూటీ- సీఎం తెలిపారు. లా అండ్ ఆర్డర్, ఎలక్ట్రిసిటీ-, మంచినీరు వాటి అంశాలు ఇబ్బంది లేకుండా చూసుకోవాలని కోరారు. ఏర్పాట్లలో ఎలాంటి అనుమానాలు, ఇబ్బందులు ఎదురైనా అధికారులు మొహమాట పడకుండా జిల్లా ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ లేదా తన దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు. ఏర్పాట్లకి సంబంధించి రోజువారి సవిరీక్షను ప్రభుత్వ సలహాదారు, ఏర్పాట్ల కమిటీ- వైస్ చైర్మన్ షబ్బీర్ అలీ రోజువారి సవిరీక్ష చేస్తారని తెలిపారు.సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రంజాన్ పవిత్ర మాసంలో ముస్లిం సోదరులకు ఏలాంటి అసౌకర్యం లేకుండా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని, దావత్ ఏ ఇఫ్తార్ కు కూడా ఘనంగా ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. ప్రభుత్వ సలహాదారు, మాజీ మంత్రి షబ్బీర్ అలీ మాట్లాడుతూ మా ప్రభుత్వం దావత్ ఏ ఇఫ్తార్ ను ఘనంగా నిర్వహిస్తుందని అన్నారు. సమావేశంలో అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన... బీఆర్ఎస్ ఎమ్మెల్యేల పరేషాన్

మేడ్చల్ మార్చి 22 (నిఘా న్యూస్) మేడ్చల్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ సీనియర్ నేత మల్లారెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో భేటీ కావడం రాజకీయవర్గాల్లో హాట్ టాపిక్ గా మారింది. ఈ సమావేశానికి మల్లారెడ్డి అల్లుడు, మల్కాజ్ గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కూడా హాజరయ్యారు. దీంతో అల్లుడితో కలిసి మల్లారెడ్డి పార్టీ మారుతున్నారనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఈ ప్రచారంపై మల్లారెడ్డి స్పందిస్తూ.. పార్టీ మారిన నేతలపై సంచలన వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రిని కలిస్తే పార్టీ మారతారని ప్రచారం చేయడం తగదన్నారు. జిల్లాలో అభివృద్ధి పనులతో పాటు మెడికల్, ఇంజినీరింగ్ సీట్ల విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశానని తెలిపారు. నియోజకవర్గంలో పెండింగ్ లో ఉన్న పనులను పూర్తి చేయించేందుకు సీఎంను కలవడంలో తప్పేముందని ప్రశ్నించారు. కాంగ్రెస్ లో చేరిన తమ పార్టీ నేతలు అక్కడ ఇమడలేక పరేషాన్ అవుతున్నారని మల్లారెడ్డి చెప్పారు. వాళ్లు ఇబ్బంది పడడం చూస్తూనే ఉన్నానని, అది చూసి కూడా తాను పార్టీ ఎలా మారుతానంటూ సెటైర్ వేశారు. ప్రస్తుతం తన వయసు 72 ఏళ్లు అని, ఈ వయసులో తాను



ఎందుకు పార్టీ మారతానని మీడియాను ఎదురుప్రశ్నించాడు. ఆ మాటకొస్తే బీఆర్ఎస్ నుంచి పోటీ చేయడానికి తమ కుటుంబంలో నలుగురు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. జమిలీ ఎన్నికలు వస్తే తాను ఎంపీగానే పోటీ చేస్తానని మల్లారెడ్డి స్పష్టం చేశారు

# త్వరలోనే దేవాలయాలకు పాలక మండళ్లు

మొదటి పేజీ తరువాయి...

3 పేర్ల ప్రతిపాదనలు రాగా.. ఈ వారంలో పదవుల భర్తీకి సన్నాహాలు సాగుతున్నాయి.. రాష్ట్రంలోని ప్రముఖ దేవాలయాల పాలక మండళ్లను భర్తీ చేసేందుకు కార్యాచరణ సిద్ధం చేసింసర్కార్. ఇప్పటికే పాలకమండళ్ల నియామకంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వద్దకు పూర్తిస్తాయి నివేదిక వెళ్లగా, తెలుగుదేశంతో పాటు- బీజేపీ, జనసేన పార్టీలిచ్చిన సిఫార్సుల జాబితా కూడా చంద్రబాబు వద్దకు చేరిందని సమాచారం.. ఈసారి మొత్తం 21 ప్రముఖ ఆలయాలకు పాలకమండళ్లను నియమించనున్నారు.%శ్రీ%దేవాలయ కమిటీ- చైర్మన్ తో పాటు- సభ్యులను కూడా నియమించేందుకు రంగం సిద్ధం అవుతోంది. మరోవైపు వ్యవసాయ మార్కెట్ కమిటీలను నియమించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పూర్తిస్థాయి కసరత్తు చేస్తున్నారు. ఏప్రిల్ మొదటి వారంలోగా మార్కెట్ యార్డ్ చైర్మన్ల నియామకాలను చేపట్టేందుకు కార్యాచరణను సిద్ధం చేస్తున్నారు. ఇప్పటికే మార్కెట్ కమిటీ-ల నియామకాలకు సంబంధించిన పక్రియ మొదలు అయ్యింది ప్రతి జిల్లా నుంచి నివేదికలు తెప్పించుకుంటోంది అధిష్టానం.. రిజర్వేషన్ల ఆధారంగా పదవులను భర్తీ చేయబోతున్నారు.. ఎస్సీ, ఎస్టీ, బీసీలతో పాటు ఓసీలకు సమ న్యాయం జరిగేలా సీఎం చంద్రబాబు కసరత్తు చేస్తున్నారట.జిల్లాల వారీగా రిజర్వేషన్లకు సంబంధించిన నివేదికలు కూడా సీఎం దగ్గరకు చేరాయట. మహిళలకు కూడా అగ్రి కల్చరల్ మార్కెట్ కమిటీ- చైర్మన్లతో పాటు- డైరెక్టర్ల పదవులు దక్కే అవకాశం ఉందనే చర్చ సాగుతోంది. మొత్తంగా పదవుల కోసం ప్రయత్నాలు చేస్తున్న కొందరు నేతలకు,ఈ దఫాలో పదవులు దక్కనున్నాయి.








ముస్లిం సోదరులు పవిత్రంగా జరుపుకునే రంజాన్ పండుగ సందర్భంగా గతంలో ఇచ్చిన హామీ మేరకు శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి పట్టణంలోని ఎంజీఎం స్కూల్ వెనుక ఉన్న ఈద్గాను సుందరంగా తీర్చిదిద్దే పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో షఫీ, బషీర్, జీలన్ కరీం, అస్మత్,చన్ బాషా,ముజీబ్,మీర్జా 16వార్డు మీర్జా,జహీర్ తదితరులు పాల్గొన్నారు.

-(శ్రీకాళహస్తి, మార్చి 22 (నిఘా న్యూస్):

# సహాయం చేసిన వారిని దేవుడు ఆశీర్వదిస్తాడు

### పేద ముస్లింలకు రంజాన్ కిట్లు పంపిణీ చేసిన ఎమ్మెల్సీ కోదండరాం



**హైదరాబాద్, మార్చి 22 (నిఘా న్యూస్):** సమాజంలో సేవా దృక్పథం మరింత పెరగాల్సిన అవసరం ఉందని, దాని ద్వారా దేశంలో పేదలకు అండగా ఉండే అవకాశం ఉంటుందని శాసనమండలి సభ్యుడు ప్రొఫెసర్ కోదండరాం అభిప్రాయపడ్డారు. అల్ హాజ్ సయ్యద్ మథర్ సాహెబ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని ఏర్పాటుచేసిన రంజాన్ కిట్ల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కోదండరాం మాట్లాడుతూ ట్రస్ట్ చైర్మన్ సయ్యద్ ఇమామ్ చేస్తున్న సేవా కార్యక్రమాలను అందరూ స్ఫూర్తిగా తీసుకొని మరిన్ని సేవా కార్యక్రమాలను విస్తృత పరచాలని సూచించారు. పవిత్రమైన రంజాన్ మాసంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం ద్వారా దేవుడు సహాయం చేసిన వారిని ఆశీర్వదిస్తాడని అభిప్రాయపడ్డారు. సయ్యద్ మదర్ సాహెబ్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సయ్యద్ ఇమామ్ మాట్లాడుతూ నగరంలోని వివిధ బస్తీలలో నివాసం ఉంటున్న పేద ముస్లింలకు సహాయం అందించడం సంతోషాన్నిస్తుందని అన్నారు. గత మూడు సంవత్సరాలుగా నిర్వహిస్తున్న రంజాన్ కిట్ల పంపిణీకి తెలంగాణ జన సమితి అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం అండదండలు అందిస్తున్నారని, ఆయనకు పార్టీ కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేశారు. గ్రేటర్ హైదరాబాద్ తెలంగాణ జన సమితి అధ్యక్షుడు ఎం నరసయ్య మాట్లాడుతూ కరోనాకాలం నుంచి ఈ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని, రానున్న కాలంలో మరిన్ని సేవా కార్యక్రమాలను చేపడతామని తెలిపారు. తెలంగాణ జన సమితి నగరంలోని వివిధ బస్తీలలో పేదలకు అండగా ఉంటుందని, రంజాన్ కిట్ల పంపిణీకి శ్రీకారం చుట్టడమే నిదర్శనమని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు గోపగాని శంకర్రావు, బైరి రమేష్, పల్లె వినయ్, యువజన జన సమితి రాష్ట్ర అధ్యక్షుడు సలీం పాష,గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి బట్టల రామచందర్, బీసీ జన సమితి అధ్యక్షుడు జస్వంత్ కుమార్, లీగల్ సెల్ కన్వీనర్ ఇస్మాయిల్, నగర ఉపాధ్యక్షులు మధు జయపాల్ రెడ్డి, లక్ష్మణ్, నగర నాయకులు మెరుగు శ్రీనివాస్ యాదవ్, రసూల్, రమేష్, సుధాకర్, భాష, మాణిక్యం, నాగభూషణం, జోరుద్దీన్, వెంకటేశ్వర్లు, కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు. నగరంలోని వివిధ బస్తీలకు చెందిన పేద ముస్లిం మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని రంజాన్ కిట్లను అందుకున్నారు.

## శిల్పారామంలో కూచిపూడి నృత్య ప్రదర్శన




**ఉప్పల్, మార్చ్ 22 (నిఘా న్యూస్):** ఉప్పల్ శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం సాయంత్రం నిహంత్రి రెడ్డి శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. వినాయక కౌతం, ఆనందనర్తన, గజవదాన, అయిగిరి నందిని, అన్నమాచార్య కీర్తన, రామదాసు కీర్తన, హరిహరావాసం, పార్వతి వల్లభష్టకం, శ్రీ రామ చంద్ర, నాగేంద్ర హారయా, డోలాయాం, భో శంభో, దేవ దేవం, గరుడగమనా అంశాలను తపస్య, జైష్ణవి, శాన్వి, అనిత, అశ్విని, జ్యోతి, హనీ, గ్రిహిత, అనిత అశ్విని, పావని మృదుల, రిధి, సుధీక్ష రెడ్డి, రిత్విక మొదలైన వారు ప్రదర్శించారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసిన జావేద్ పాషా



**మనోహరాబాద్, మార్చ్ 22 (నిఘా న్యూస్):** మనోహరాబాద్ మండల కేంద్రంలో సీఎంఆర్ఎఫ్ రిలీఫ్ ఫండ్ చెక్కులను మనోహరాబాద్ గ్రామానికి చెందిన ర్యాకల ఝాన్సీకి 34 వేలు, వంగల అభిలాష్ రెడ్డికి 50 వేల రూపాయల చెక్కును మనోహరాబాద్ మాజీ ఉపసర్పంచ్ చిట్కుల వెంకటరెడ్డి మరియు పిఎసిఎస్ డైరెక్టర్ జావేద్ పాషా ఆధ్వర్యంలో ఇవ్వడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదవారికి ఆరోగ్య నిమిత్తం అందిస్తున్న పథకం సీఎం సహాయనిధి పేదల పాలిటి పెన్నిదిగా ఉపయోగ పడుతుందని వారు కితాబిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శంకర్, నవీన్, కృష్ణారెడ్డి, సన్నీ, శ్రీనివాస్ రెడ్డి, సతీష్, కిట్టు తదితరులు పాల్గొన్నారు.

## దివంగత కృష్ణ గౌడ్ కుటుంబాన్ని పరామర్శించిన దత్తాత్రేయ



**అంబర్ పేట, మార్చ్ 22 (నిఘా న్యూస్):** ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన బిజెపి డివిజన్ పార్టీ ఉపాధ్యక్షుడు దివంగత పేడూరి కృష్ణ గౌడ్ కుటుంబ సభ్యులను హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ శనివారం పరామర్శించారు. కుమ్మరివాడిలోని వారి నివాసానికి వచ్చిన గవర్నర్ కృష్ణ మృతి పట్ల ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కృష్ణ గౌడ్ సతీమణి లావణ్య, కుమారుడు సాయినాథ్ గౌడ్, కుమార్తె నందిని, చెల్లెలు ఇందిరా, లలితానంద రాజ్ గౌడ్ ల కు గవర్నర్ ధైర్యం చెప్పి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా గవర్నర్ దత్తాత్రేయ కృష్ణ గౌడ్ తో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. గత 40 సంవత్సరాలుగా క్రియాశీల కార్యకర్తగా పార్టీ చేపట్టిన ప్రతి కార్యక్రమంలో కృష్ణ గౌడ్ చురుగ్గా పాల్గొన్నారని పేర్కొన్నారు. గవర్నర్ తో పాటు డివిజన్ బిజెపి అధ్యక్షుడు చుక్క జగన్, స్టేట్ కౌన్సిల్ మెంబర్ దత్తు ముదిరాజ్, డివిజన్ ప్రధాన కార్యదర్శులు కోడూరు సురేష్, రోహిత్ నంద రాజ్ గౌడ్, అఖిలేష్ గౌడ్, రావుల రోహిత్, సాయి, బంటి తదితరులు ఉన్నారు.

## పాఠశాలలో ప్రమాదం అంచున వాటర్ ట్యాంక్



**అశ్వారావుపేట, మార్చ్ 22 (నిఘా న్యూస్):** అశ్వారావుపేట మండలంలోని తిరుమలకుంట ప్రాథమికొన్నత పాఠశాలలో ఉన్న వాటర్ ట్యాంక్ ప్రమాదం అంచుకు చేరింది. ట్యాంక్ మెట్లు మొత్తం తుప్పుపట్టి ఎక్కడానికి కూడా విలు లేకుండా, మొత్తం బీటలుబారింది. ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని పాఠశాలకు వస్తున్న విద్యార్థులు భోజనం చేసిన తరువాత అక్కడ చేతులు కడగాలి అంటేనే కూలి పోతుందనే భయం విద్యార్థుల్లో పట్టుకుంది. ఏది అయినా జరిగితే మా పిల్లల భవిష్యత్ ఎలా అని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులు పరిశీలించి తగు చర్యలు తీసుకొని పిల్లలకు ఆటంకం కలుగకుండా చూడాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# కెఎల్ఆర్ తో అఖిలపక్ష నేతల భేటీ

- ఫ్యూచర్ సిటీలో మహేశ్వరం మండలం విలీనంపై విజ్ఞప్తి
- ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చిన కిచ్చెన్న



**మహేశ్వరం, మార్చి 22 (నిఘా న్యూస్):** మహేశ్వరం మండలాన్ని ఫ్యూచర్ సిటీలో కలపాలని జేఏసీ అధ్యక్షులు రఘుపతి ఆధ్వర్యంలో అఖిలపక్ష నాయకులు మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డిని కలిశారు. తుక్కుగూడ కాంగ్రెస్ కార్యాలయంలో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ మహేశ్వరాన్ని మహానగరంగా మార్చాలంటే ఫోర్త్ సిటీలో కలపాలన్న విజ్ఞప్తిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. భవిష్యత్ తరాలకు మంచి భవిష్యత్ ఉండాలంటే ఫ్యూచర్ సిటీలో విలీనం చేయాలని మహేశ్వరం ఫ్యూచర్ సిటీ జేఏసీ కోరిందని చెప్పారు. మహేశ్వరం నియోజకవర్గంలో ఉన్న రెండు మండలాలను ఫోర్త్ సిటీలో కలిపితేనే బాగుంటుందని ముఖ్యమంత్రి, మంత్రులు భట్టి, శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్తామని లక్ష్మారెడ్డి చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు దీప భాస్కర్ రెడ్డి, అఖిలపక్ష నేతలు యాదగిరి రెడ్డి, జంగయ్య యాదవ్, సుదర్శన్ రెడ్డి, మాదవాచారి, సుదర్శన్ యాదవ్, వర్కల యాదగిరి, హనుమగళ్ల చంద్రయ్య, కర్నాటి మనోహర్, కర్ణాకర్ రెడ్డి, దత్తు నాయక్, సీపీఎం రవి మండల నాయకులు పాల్గొన్నారు.

## పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్



**కరీంనగర్, మార్చి 22 (నిఘా న్యూస్):** పదవ తరగతి పరీక్షల కేంద్రాలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కరీంనగర్ ముకారాంపురం లోని ప్రభుత్వ పురాతన పాఠశాల, వాణినికేతన్ పాఠశాల, మంకమ్మతోట లోని ధన్గర్ వాడి ఉన్నత పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్షా కేంద్రాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి పరీక్ష జరుగుతున్న సరళిని పరిశీలించారు. పరీక్ష కేంద్రంలో కల్పించిన మౌళిక సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. పరీక్షా కేంద్రాల్లోకి విద్యార్థులతో పాటు, సిబ్బందిని నిశిత పరిశీలన అనంతరమే అనుమతించాలని తెలిపారు. పరీక్షా పత్రాలు, జవాబు పత్రాల రవాణా పోలీస్ ఎస్కార్ట్ తో చేయాలన్నారు. ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా పరీక్షలు సజావుగా జరిగేలా చూడాలని కలెక్టర్ అన్నారు.

# ప్రతి నీటి చుక్కనూ ఒడిసి పట్టాలి

### ఘనంగా ప్రపంచ నీటి దినోత్సవం
### జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి




**కరీంనగర్, మార్చి 22 (నిఘా న్యూస్):** ప్రతి వర్షం నీటి చుక్కను ఒడిసి పట్టాలని నీటి వృధాను పూర్తిగా అరికట్టాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. తిమ్మాపూర్ మండలంలోని ఎల్ ఎం డి కాలనీలో గల మిషన్ భగీరథ కార్యాలయ సమావేశ మందిరంలో శనివారం ప్రపంచ నీటి దినోత్సవం నిర్వహించారు. మిషన్ భగీరథ శాఖ ఆధ్వర్యంలో యూనిసెఫ్ సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మానవ మనుగడకు నీటి లభ్యత కోసం వెతకాల్సిన పరిస్థితి రావడం బాధాకరమని అన్నారు వర్షాధార నీటిని కాపాడుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరి పైనా ఉందని అన్నారు. మురుగునీరు వెళ్లేందుకు ఇంటిలో పకడ్బందీ ఏర్పాట్లు చేసుకుంటున్నట్టుగానే ప్రతి ఇంట్లో వర్షాధార నీటిని నిల్వ చేసే ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. నీటి సంరక్షణ చర్యల్లో భాగంగా మరిన్ని చెక్ డ్యాములు, ఇంకుడు గుంతల నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని అన్నారు. అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ మిషన్ భగీరథ తాగునీటి సరఫరాలో ఎక్కడైనా లోపాలు ఉంటే గుర్తించి సరిచేయాలని అన్నారు. నీటి వృధాను అరికట్టేందుకు గ్రామ కార్యదర్శులు ప్రతి ఇంటిలోని నల్లాకు ఆన్ ఆఫ్ ఉండేలా గ్రామస్తులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఓవర్ హెడ్ ట్యాంకులు, సరఫరా చేసే పైపుల నుండి నీరు వృధా కాకుండా చూడాలని, ఎప్పటికప్పుడు మరమ్మతులు చేయాలని ఆదేశించారు. వేసవి దృశ్య చివరి ఇంటి వరకు తాగు నీరు అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా నీటిని వృధా చేయరాదని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ ఎస్.ఇ కే.రాములు. ఇ.ఇలు అంజన్ రావు, రామ్ కుమార్, ప్రభుత్వ వసతి గృహాల విద్యార్థులు పాల్గొన్నారు.

## బాధితుడికి ప్రధాని సహాయ నిధి అందజేత



**నంద్యాల, మార్చి 22 (నిఘా న్యూస్):** నంద్యాల పట్టణంలోని బాలసుబ్బయ్య తోట ప్రాంతానికి చెందిన గడికారి దేవి అను వివాహిత మహిళ అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రి ఖర్చు నిమిత్తం నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరిని వారి కుటుంబ సభ్యులు సంప్రదించడంతో ఎంపీ వెంటనే స్పందించి ప్రధానమంత్రి సహాయనిధి ద్వారా మూడు లక్షలు మంజూరు చేయించి నేరుగా భాధితురాలి బ్యాంక్ అకౌంట్ కు పీఎం రిలీఫ్ ఫండ్ నిధులు మూడు లక్షలు శనివారం జమచేయడం జరిగిందని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి చెప్పారు. తమ కష్టాలు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికి విన్నవించిన వెంటనే స్పందించి, ప్రధాన మంత్రి సహాయ నిధి నుంచి నిధులు మంజూరు చేయించి సహాయం అందించిన ఎంపీ శబరికి ధన్యవాదములు తెలిపిన బాధిత కుటుంబ సభ్యులు.

# విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు

### పోలీస్ కమిషనర్ డాక్టర్.బి.అనురాధ



**సిద్దిపేట, మార్చ్ 22 (నిఘా న్యూస్):** సిద్దిపేట రూరల్ సర్కిల్ దుబ్బాక సర్కిల్ పోలీస్ అధికారులతో కమిషనర్ కార్యాలయంలో పెండింగ్ ఉన్న కేసులపై సమీక్ష నిర్వహించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. కేసు నమోదైన వెంటనే నిందితులను అరెస్టు చేయాలి, నిందితులను అరెస్టు చేసే విషయంలో ఎలాంటి జాప్యం ఉండకూడదు. ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వారి సమస్యను పరిష్కరించాలి. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నూతన టెక్నాలజీని అధికారులు సిబ్బంది అందిపుచ్చుకోవాలి ఏరోజుకు కారోజు అప్డేట్ కావాలి, కేసు నమోదైన వెంటనే నిందితులను అరెస్టు చేయాలి. ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వారి సమస్యను పరిష్కరించాలి. పదవ తరగతి పరీక్షల సందర్భంగా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలి, రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ముందస్తు ప్రణాళికలు తయారు చేసుకోవాలి. లాంగ్ పెండింగ్ కేసులు త్వరగా డిస్పోజల్ చేయాలని ఆదేశించారు. 2023, 2024 సంవత్సరంలో పెండింగ్ ఉన్న కేసులలో అన్ని కోణాల్లో పరిశోధన చేసి కేసులు ఫైనల్ చేయాలని సూచించారు. విధి నిర్వహణలో అలసత్వం వహించే వారిపై శాఖపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశంలో సిద్దిపేట రూరల్ సీఐ శ్రీను, దుబ్బాక సీఐ శ్రీనివాస్, సిసిఆర్బి ఇన్స్పెక్టర్ రామకృష్ణ, ఎస్బి ఇన్స్పెక్టర్లు కిరణ్, శ్రీధర్, శ్రీధర్ గౌడ్, ఏఓ యాదమ్మ, ఎస్ఐలు అపూర్వ రెడ్డి, కృష్ణారెడ్డి, బాలకృష్ణ, ఆసిఫ్, గంగరాజు, హరీష్, పరుశురామ్, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

### కార్పొరేటర్ బండారు శ్రీవాణి



**రామంతపూర్, మార్చి 22 (నిఘా న్యూస్):** అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని రామంతపూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి అధికారులకు సూచించారు. శనివారం డివిజన్ పరిధిలోని ఇందిరానగర్ లో జరుగుతున్న సివరేజ్ పనులను కార్పొరేటర్ అధికారులతో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ చివరేజ్ పనులు కొనసాగుతున్నప్పుడు ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా త్వరితగతిన పూర్తి చేయాలని ఆమె అధికారులకు సూచించారు. ఇందిరానగర్ లో సివరేజ్ పనులు పూర్తయితే ప్రజలకు డ్రైనేజీ సమస్య తీరుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో జలమండలి మేనేజర్ రవీందర్, కిషన్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం

### లింగంపల్లి డివిజన్ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



**శేరిలింగంపల్లి, మార్చి 22 (నిఘా న్యూస్):** శేరిలింగంపల్లి డివిజన్లో అభివృద్ధిలో ఎలాంటి ఆటంకాలు లేకుండా ముందుకు పోతున్నామని డివిజన్ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. నల్లగండ్ల చెరువు నుండి బిహెచ్ఇఎల్ చౌరస్తా ఇండియన్ గ్యాస్ గోడౌన్ నాలా వరకు ఎస్ ఎన్ డిపి అండర్ హెచ్ -సిటీలో భాగంగా రూ. 28 కోట్లు 45 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా చేపడుతున్న ఓపెన్ డ్రైన్ ఆర్ సి సి బెడ్, సైడ్ వాల్స్ నిర్మాణం పనులను సంబంధిత జిహెచ్ఎంసీ అధికారులతో కలిసి శనివారం కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలాల విస్తరణ పనులతో లోతట్టు ముంపు ప్రాంతాలకు శాశ్వత ఉపశమనం అని పేర్కొన్నారు. ఆర్ సి సి బాక్స్ డ్రైన్ పనులు నాణ్యతతో నిర్మించాలని అధికారులను ఆదేశించారు. పనుల్లో జాప్యం జరగకుండా స్థానికవాసులకు ఇబ్బంది కలగకుండా రాబోయే వర్షాకాలంలోపు పరిసర ప్రాంతవాసులకు అందుబాటులోకి తీసుకువచ్చేలా కృషి చేస్తున్నామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసీ ఇంజనీరింగ్ సెక్షన్ డిఈ ఆనంద్, ఏఈ భాస్కర్, ఎస్ఎన్డిపి జిహెచ్ఎంసీ డిఈ రాజు, డివిజన్ అధ్యక్షులు వీరేశం గౌడ్, కే.రాంచందర్, కొండల్ రెడ్డి, నారాయణ, లక్ష్మణ్, బచ్చు రాజు, ఖాజా పాషా, గోవింద్ చారీ, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, గోపాల్ యాదవ్, పవన్, రాము, గోపాల్, సయ్యద్ మీర్ అలీ, అహ్మద్, సుభాష్, యాదగిరి, సురేష్, మహేష్ చారీ, రాజు, వినయ్, స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.

## అధ్యాపక వ్యవస్థకే తలమానికం సురేష్



**శ్రీకాళహస్తి, మార్చ్ 22 (నిఘా న్యూస్):** రాష్ట్ర స్థాయిలో గురుబ్రహ్మ అవార్డు అందుకున్న సందర్భంగా కునాటి సురేష్ ను శాలువాతో ఘనంగా సత్కరించిన శ్రీకాళహస్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి. తలపా దామోదరం రెడ్డి మాట్లాడుతూ నేటి విద్యా వ్యవస్థలో ఇటువంటి అధ్యాపకులు ఉండడం ఎంతో గర్వకారణం అని కూనాటి సురేష్ మండల, జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో విద్యాశాఖ మంత్రుల చేతులతో మరియు రాష్ట్రపతి చేతుల మీద ఎన్నో అవార్డులు, పథకాలు, అందుకున్న ఘనత సురేష్ కు దక్కిందని ప్రశంసించారు. ఇటువంటి అధ్యాపకులు శ్రీకాళహస్తిలో పుట్టడం శ్రీకాళహస్తికే గర్వకారణమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి కరీముల్లా శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు సురేందర్ రెడ్డి, మునిరాజా తదితరులు పాల్గొన్నారు.

## స్విమ్మింగ్ పూల్ ను పరిశీలించిన కార్పొరేటర్



**అంబర్ పేట, మార్చ్ 22 (నిఘా న్యూస్):** అంబర్ పేట్ మున్సిపల్ గ్రౌండ్ లోని రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ స్విమ్మింగ్ పూల్ ను కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్ శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ స్విమ్మింగ్ పూల్ ను పరిశీలించి సంబంధిత అధికారులతో మాట్లాడారు. వేసవి కాలం కావున పైగా విద్యార్థులకు సెలవులు వస్తుండడంతో త్వరితగతిన స్విమ్మింగ్ పూల్ కు మరమ్మతులు చేసి అందుబాటులోకి తీసుకురావాలని కార్పొరేటర్ అధికారులను ఆదేశించారు. ఒక వారం రోజుల్లో స్విమ్మింగ్ పూల్ ను ప్రజలకిఅందుబాటులోకి తీసుకొస్తామని అధికారులు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్విమ్మింగ్ పూల్ సిబ్బంది, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాక నర్సింగ్ గంగపుత్ర,రాజు తదితరులు పాల్గొన్నారు.

## పాకాలలో రేపు గ్రీవెన్స్ డే

### ఉదయం తొమ్మిది గంటలకే ప్రారంభం

### పాకాల తాసిల్దార్ సంతోష్ సాయి




**చంద్రగిరి, మార్చి 22 (నిఘా న్యూస్):** తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో సోమవారం గ్రీవెన్స్ కార్యక్రమం ఉదయం తొమ్మిది గంటలకే ప్రారంభం అవుతుందని పాకాల తాసిల్దార్ సంతోష్ సాయి శనివారం తెలిపారు.ఈ సందర్భంగా తాసిల్దార్ సంతోష్ సాయి మాట్లాడుతూ ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్న కారణంగా ప్రతి సోమవారం మండల కేంద్రంలో జరుగుచున్న ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు నిర్వహించబడుతుందని తెలిపారు.ప్రజల నుండి సమస్యల అర్జీలను స్వీకరించడం జరుగుతుందని పేర్కొన్నారు.ఎండ తీవ్రత ఎక్కువగా వున్న కారణంగా ప్రజల సౌకర్యార్థం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు నిర్వహించబడుతుందని అన్నారు. ఈ మార్పును ప్రజలు గమనించి సద్వినియోగం చేసుకోగలరని తెలిపారు.

## నీరు లేనిదే జీవం లేదు

### అంతర్జాతీయ జల దినోత్సవం సందర్బంగా చలివేంద్రం ఏర్పాటు

### వెంకటాపూర్ తహసీల్దార్ గిరిబాబు



**ములుగు, మార్చి 22 (నిఘా న్యూస్):** జీవకోటికి నీరే ప్రాణధారమని వెంకటాపూర్ మండల తహసీల్దార్ గిరిబాబు అన్నారు. అంతర్జాతీయ జల దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో శనివారం చలివేంద్రం ఏర్పాటు చేశారు. కాగా ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథులు గా హాజరై చలివేంద్రంను ప్రారంభించారు. ఆనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో తహసిల్దార్ మాట్లాడుతూ నీరు లేనిదే జీవం లేదని, భావితరాల భవిష్యత్తు కోసం ప్రతి నీటి బొట్టును ఒడిసి పట్టాలని పేర్కొన్నారు. అంతేకాకుండా వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని వివిధ పనుల నిమిత్తం కార్యాలయానికి వచ్చే ప్రజల కోసం కార్యాలయంలో చలి వేంద్రం ఏర్పాటు చేయటం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమం లో ఆర్.ఐ విజేందర్ తోపాటు కార్యాలయ సిబ్బంది, మండల ప్రజలు పాల్గొన్నారు.

## మనో వికాసంలో ఉపాధ్యాయుల పాత్ర ప్రశంసనీయం

### ఆక్స్ ఫర్డ్ గ్రామర్ స్కూల్ వైస్ చైర్పర్సన్ ప్రార్ధన మణికొండ



**హైదరాబాద్, మార్చి 22 (నిఘా న్యూస్):** విద్యార్థుల మనోవికాసం, సమగ్రాభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర ప్రశంసనీయం అని ఆక్స్ ఫర్డ్ గ్రామర్ స్కూల్ వైస్ చైర్పర్సన్ ప్రార్ధన మణికొండ అన్నారు. శనివారం హిమాయత్‌నగర్ ఆక్స్ ఫర్డ్ గ్రామర్ స్కూల్ జూనియర్స్ పాఠశాల ఆడిటోరియంలో కిండర్ గార్టెన్ గ్రాడ్యు యేషన్ డేను ఘనంగా నిర్వహించారు. కెజి గ్రాడ్యుయేషన్ డిప్లొమాల పంపిణీ కార్యక్రమాన్ని తల్లిదండ్రుల మధ్య నిర్వహించారు. ఈ సందర్బంగా యువ గ్రాడ్యుయేట్లు సాధించిన విజయాలను వారు అభినందించారు. చిన్నారులు సంగీతం, నృత్యం, ప్రసంగాల ద్వారా తమ ప్రతిభను ప్రదర్శించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ కట్టా ప్రభాకర్, డీన్ రామాంజుల, ప్రిన్సిపాల్ ఫాతిమా కాజిమ్ పాల్గొన్నారు.

# పెబ్బేరు ప్రెస్ క్లబ్ అక్రమ రిజిస్ట్రేషన్ పై కలెక్టర్ కు ఫిర్యాదు



**పెబ్బేరు, మార్చి 22 (నిఘా న్యూస్):** వనపర్తి జిల్లా పెబ్బేరు ప్రెస్ క్లబ్ లో గత సంవత్సరం క్రితం ఓటింగ్ పద్ధతిలో గొడుగు బాల వర్ధన్ అను విలేకరిని ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా అందరి తీర్మానంతో ఎన్నుకోవడం జరిగింది.పెబ్బేరు ప్రెస్ క్లబ్ పేరుపై దొంగ రిజిస్ట్రేషన్ చేసిన కేతేపల్లి రాజుపై చర్యలు తీసుకోవాలని,అలాగే అతనికి సహకరిస్తున్న కొందరు వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని,మహబూబ్ నగర్ డిస్ట్రిక్ట్ రిజస్ట్రార్,తో మాట్లాడి అట్టి దొంగ రిజిస్ట్రేషన్ ను రద్దు చేయించాలని గతంలో ప్రభుత్వ పత్రిక విలేఖరిగా పనిచేసి అక్రమాలకు పాల్పడిన కేతేపల్లి రాజుపై ఆధారాలతో పెబ్బేరు జర్నలిస్టులు జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్,కి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మరియు డీపీఆర్వో సీతారాములు,ని కలిసి లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఇలాంటి దొంగ రిజిస్ట్రేషన్లు చేసుకోవడం చట్టపరమైన నేరమని, ఎలాంటి ఆధారాలు లేకుండా అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్న బొడ్డుపల్లి రాజు(కేతేపల్లి)పై చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ,కలెక్టర్ హామి ఇచ్చారు.ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు బాలవర్ధన్ మాట్లాడుతూ బొడ్డుపల్లి రాజు(కేతేపల్లి) అనే వ్యక్తి తన స్వప్రయోజనాల కోసం ఒక పెబ్బేరు ప్రెస్ క్లబ్ పేరుతొ నకిలీ వాట్సాప్ గ్రూప్ ను తయారు చేసి,ప్రెస్ క్లబ్ పేరుపై వాట్సప్ గ్రూప్ లు లోగోలు తయారు చేసుకుని, ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్ గా కూడా రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడు.నిజమైన కమిటీ,ఇతర జర్నలిస్ట్ లను వారి అనుమతి లేకుండా యాడ్ చేసి వారికి మా మీద అసత్య ప్రచారాలు చేస్తున్నారు. మేము రిజిస్ట్రేషన్ చేసుకోవాలనుకున్న ప్రెస్ క్లబ్ పెబ్బేరు పేరుతో మహబూబ్ నగర్ రిజిస్ట్రేషన్ ఆఫీసులో, ఎలాంటి సమాచారం ఇవ్వకుండా,మా అనుమతి లేకుండా అక్రమంగా రిజిస్ట్రేషన్ చేశాడు.ప్రెస్ క్లబ్ ఈ విషయమై, మహబూబ్ నగర్ రిజిస్ట్రేషన్ ఆఫీసులోనూ ఆ రిజిస్ట్రేషన్ ను రద్దు చేయాలని ఫిర్యాదు చేశారు.ప్రస్తుతం ఎలాంటి ప్రధానమైన పత్రికల్లో పని చేయక పోవడంతో తన ఉనికి పడిపోతుందని దురుద్దేశంతో ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులకు తెలియజేయకుండా తన సొంతంగా ప్రెస్ క్లబ్ పెబ్బేరుపై దొంగ రిజిస్ట్రేషన్ చేసుకున్నారని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బాలవర్ధన్ తెలిపారు.

# నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



**నారాయణపేట, మార్చ్ 22 (నిఘా న్యూస్):** కడ కింద మంజూరైన నిధులతో నారాయణపేట జిల్లాలో చేపట్టాల్సిన పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులకు సూచించారు. శనివారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో జిల్లాలోని మద్దూరు, గుండుమల్, కొత్తపల్లి, కోస్గి మండలాల అభివృద్ధికి సంబంధించి మంజూరైన నిధులతో చేపట్టాల్సిన పనులపై నారాయణపేట్, వికారాబాద్ జిల్లాల అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న అభివృద్ధి పనులను అధికారులు తమ శాఖలకు నిర్దేశించిన పనులను ప్రాధాన్యత క్రమంలో చేపట్టాలన్నారు. మంజూరు అయిన పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. నారాయణ పేట జిల్లాలోని కోస్గి, మద్దూర్ మండలాలలో ఇంకా చేపట్టాల్సిన వివిధ అభివృద్ధి పనుల గురించి సంబంధిత అధికారుల నుంచి వివరాలను అడిగి తెలుసుకున్నారు. మద్దూరు, కోస్గి మండలాల పరిధిలో మద్దూరు నుంచి లింగాల్ చేడ్ వరకు డబుల్ రోడ్డు నిర్మాణం, నారాయణ పేట నుంచి మద్దూర్ వరకు రోడ్డు విస్తరణ, కోటకొండ నుంచి మద్దూరు వరకు, రావుల్ పల్లి నుంచి మద్దూరు వరకు బీటీ రోడ్ల నిర్మాణాలు ఏ ఏ దశలో ఉన్నాయని ఆర్ అండ్ బి అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే గుండుమల్, కొత్త పల్లి మండల కాంప్లెక్స్ పనులు ప్రారంభమయ్యాయా లేదా అని సంబంధిత శాఖ అధికారులతో ఆరా తీశారు. ఆయా మండలాలలో విద్యుత్ శాఖ పరంగా ఏర్పాటు చేయాల్సిన సబ్ స్టేషన్లు, రోడ్డు విస్తరణ సందర్భంగా రోడ్డుకు ఇరువైపులా విద్యుస్ స్తంభాల ఏర్పాట్ల గురించి విద్యుత్ శాఖ అధికారులతో చర్చించారు. మద్దూరు, గుండు మాల్, కొత్త పల్లి, కోస్గి మండలాల పరిధిలో మిగిలిన అర్హులను గుర్తించి వారికి గృహజ్యోతిని అమలు చేయాలని ఆమె ఆదేశించారు. కోస్గి మున్సిపాలిటీ పరిధిలో పట్టణ ప్రధాన రహదారి విస్తరణ. అంతర్గత రహదారుల నిర్మాణాల గురించి అడిగారు. పనులను వేగంగా పూర్తి చేయాలన్నారు. మద్దూరు, కోస్గి మండలాల్లో ప్రతిపాదించిన అభివృద్ధి పనులను నిర్ణీత గడువులోగా పూర్తిచేయాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు.

# చేనేతల సంక్షేమానికి బడ్జెట్ లో నిధులు పెంచాలి

### చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు వనం శాంతికూమార్



**మోత్కూరు, మార్చి 22 (నిఘా న్యూస్):** చేనేత సంక్షేమానికి, హామీల అమలుకు ప్రభుత్వం రాష్ట్ర బడ్జెట్ లో కేటాయించిన నిధులు ఏ మూలకు సరిపోవని వెంటనే సవరించి తగిన నిధులు కేటాయించాలని చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు వనం శాంతికూమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. శనివారం మోత్కూర్ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, వినతి పత్రం ఇచ్చి నిరసన వ్యక్తం చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో చేనేత కార్మికులకు ఉపాధి కల్పిస్తామని,సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి నేతన్న కుటుంబాలను ఆదుకుంటామని తెలిపి,చేనేత కార్మికుల సంక్షేమానికి,హామీల అమలుకు దాదాపు రూ.2 వేలకోట్లు కేటాయించ వలసిన ప్రభుత్వం ఈ బడ్జెట్లో కేవలం రూ.371 కోట్లు మాత్రమే కేటాయించి చేతులు దులుపుకుందని అన్నారు. ఈ కొద్దిపాటి బడ్జెట్ తో ఇచ్చిన హామీలు ఎలా అమలు చేస్తారో కాంగ్రెస్ ప్రభుత్వం సమాధానం చెప్పాలని అన్నారు. అధికారం కోసం హామీలు ఇవ్వడం తప్ప కార్మికులకు ఉపాధి కల్పించి సంక్షేమ పథకాలు అమలు చెయ్యాలనే చిత్త శుద్ధి ప్రభుత్వానికి లేదని విమర్శించారు.ఉపాధి కోల్పోయిన చేనేత కార్మికులు అప్పులపాలై ఆత్మహత్యలకు పాల్పడుతున్న తరుణంలో కార్మికులను ఆదుకోవలసిన భాద్యత ప్రభుత్వం పై ఉందని,వెంటనే బడ్జెట్ సవరించి ఇచ్చిన హామీల అమలుకు కావలసిన నిధులను కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటనర్సు,పద్మశాలి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పోచం కన్నయ్య,చేనేత నాయకులు పసునూరి యాదయ్య,తాటి లక్ష్మణ్,రేగోటి శ్రీనివాస్,పసునూరి రమేష్,రవి,పోచం నర్సింహ,జెల్ది సోమయ్య, బిరుదు శ్రీనివాస్,తవిటి హరినాథ్,గుర్రం అంబదాస్ తదితరులు పాల్గొన్నారు.

### టిడిపి జిల్లా అధ్యక్షుడు..

# మాజీ జెడ్పీ చైర్మన్ నవీన్ దంపతుల వివాహ రజతోత్సవం



### హాజరైన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కూటమి నాయకులు

**జగ్గంపేట, మార్చి 22 (నిఘా న్యూస్):** కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ జ్యోతుల నవీన్ లక్ష్మీదేవి దంపతుల 25వ పెళ్లిరోజు సందర్భంగా జ్యోతుల నవీన్ తనయుడు అనీష్ నెహ్రూ అంగరంగ వైభవంగా నవీన్ లక్ష్మీదేవి దంపతుల వివాహ రజతోత్స వేడుకలు నిర్వహించారు. ముందుగా జగ్గంపేట నవీన్ ఇంటివద్ద అన్నవరం సత్యనారాయణ స్వామి వారి వ్రతం నోచుకుని పరిణయ ఫంక్షన్ హాల్ కు చేరుకున్నారు. నవీన్ తల్లిదండ్రులు జగ్గంపేట శాసనసభ్యులు, టీటీడీ బోర్డు మెంబర్ జ్యోతుల నెహ్రూ మణి దంపతులు నవీన్ లక్ష్మీదేవి లకు దండలు మార్పించి కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలియజేసి ఆశీస్సులు అందించారు. జ్యోతుల నవీన్ దంపతులకు శుభాకాంక్షలు తెలియజేసేందుకు మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు, రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు, ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్, అనంత ఉదయ భాస్కర్, కూడా చైర్మన్ తుమ్మల బాబు, మాజీ ఎంపీ గిరిజాల వెంకటస్వామి నాయుడు, మాజీ ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావు, ఎస్ వి ఎస్ ఎన్ వర్మ, పర్వత బాపనమ్మ, గన్ని కృష్ణ ,రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ ప్రభుత్వ సలహాదారు శ్రీరామ్ సత్యనారాయణ, నిమ్మకాయల రంగనాథ్, జక్కంపూడి గణేష్, వరుపుల తమ్మయ్య బాబు, తుమ్మలపల్లి రమేష్, నాలుగు మండలాల అధికారులు, కుటమి నాయకులు, వేలాదిగా కార్యకర్తలు పాల్గొన్నారు.

## సేద్యపు నీటికుంటకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



**కోరుకొండ, మార్చి 22 (నిఘా న్యూస్):** కోరుకొండ మండలం మధురపూడి గ్రామంలో సేద్యపు నీటికుంట (ఫారం పాండ్) మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నీటి భద్రతతో భూగర్భ జలాలు పెరిగి భావితరాలకు బంగారు భవిష్యత్తు ఉంటుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంకుడు గుంతలు కార్యక్రమం కోరుకొండ మండలం మధురపూడి గ్రామంలో శనివారం రాజనగరం నియోజకవర్గ శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ కి ఘన స్వాగతం పలికిన మధురపూడి గ్రామ ప్రజలు. ఈ కార్యక్రమంలో జనసేన తెలుగుదేశం బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, గ్రామ ప్రజలు భారీగా పాల్గొన్నారు.

## ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా విద్యార్థుల ర్యాలీ



**అంబర్ పేట, మార్చ్ 22 (నిఘా న్యూస్):** ప్రపంచ నీటి దినోత్సవాన్ని పురస్కరించుకుని మార్పు ఎన్జీవో ఆధ్వర్యంలో సందర్భంగా మంచినీటి పొదుపు, భూగర్భ జలాల సంరక్షణపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ నల్లకుంట నరేంద్ర పార్క్ వద్ద భారీ ర్యాలీని నిర్వహించారు. భూగర్భజల వనరుల శాఖ డిప్యూటీ డైరెక్టర్ జగన్నాథరావు, జలమండలి శివం సెక్షన్ మేనేజర్ రోహిత్, అవంతి డిగ్రీ కాలేజ్ ఎన్ సి సి విద్యార్థులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు నీటిని పొదుపుగా వాడుకుందాం. వచ్చే తరాలకు అవకాశాలు ఇద్దాం అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా అధికారులు ఇంటింటికి వెళ్లి మంచినీటిని పొదుపుగా వాడాలని, భూగర్భ జలాల పెంపుకు వాటర్ హార్వెస్టింగ్ పిట్ లు తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## సబ్సిడీపై వ్యవసాయ పరికరాల కోసం దరఖాస్తుల ఆహ్వానం



**నిజాంపేట్, మార్చ్ 22 (నిఘా న్యూస్):** తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ శాఖ 2024-2025 ఆర్థిక సంవత్సరానికి రాయితీపై వ్యవసాయ పరిసరాలను అందించడానికి దరఖాస్తు ప్రక్రియ ప్రారంభించిందని మండల వ్యవసాయ అధికారి ఆసియా బేగం ప్రకటనలో మాట్లాడుతూ అర్హులైనటువంటి రైతులు పట్టా పాస్ పుస్తకం కలిగిన ఎస్సీ ఎస్టీ జనరల్ మహిళలు మాత్రమే అర్హులు ఎస్సీ ఎస్టీ రైతులకి 50శాతం రాయితీ జనరల్ రైతులకి పై 40 శాతం రాయితీ ఇవ్వబడింది రూ లక్ష లబ్దిపొందు రైతులు కనీసం ఒక ఎకరంలోపు భూమి కలిగి ఉండాలి లక్ష లేదా అంతకన్నా ఎక్కువ లబ్ధి పొందు రైతులు ఖచ్చితంగా ఒక ఎకరం భూమి కలిగి ఉండాలి. దరఖాస్తు కావలసిన పత్రాలు దరఖాస్తు పారం పట్టాదారు పాస్ పుస్తకం ఆధార్ కార్డు ట్రాక్టర్ కు సంబంధించిన పరికరాలకి ఆర్ సి జిరాక్స్ పాస్ ఫోటో నేలసారంకు సంబంధించిన సాయిల్ హెల్త్ కార్డు తప్పనిసరి. ఈ నెల 24 వ తేదీ వరకు దరఖాస్తు చేసుకున్న వారు మాత్రమే లబ్ది పొందగలరు. కావున త్వరిత గతిన క్లస్టర్ ఏ ఈ ఓ మండల వ్యవసాయ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలి మండల వ్యవసాయ అధికారి తెలిపారు.

## వికసిత భారత్.. యూత్ పార్లమెంట్ కు ఎన్నికైన వ్యవసాయ విద్యార్థిని



**అశ్వారావుపేట, మార్చి 22 (నిఘా న్యూస్):** వికసిత భారత్ యూత్ పార్లమెంట్ కు స్థానిక వ్యవసాయ కళాశాల బి.యస్.సి. అగ్రికల్చర్ రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని కే.లేఖన జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి కి ఎంపికయింది. ఈ నేపద్యంలో శనివారం కళాశాల సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు కే.లేఖన కు శుభాకాంక్షలు తెలిపారు. కళాశాల అసోసియేట్ డీన్ డా. జె. హేమంత కుమార్, లేఖనను అభినందించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ కళాశాలలోని విద్యార్థిని విద్యార్థులు నేటి పోటి ప్రపంచంలో విద్యతో పాటు వ్యక్తిత్వ వికాసానికి తోడ్పడె వివిధ నైపుణ్యాలు ఖచ్చితంగా నేర్చుకోవాలని సూచించారు. మిగిత విద్యార్థులు కూడా ఇదే స్పూర్థితో ముందుకు సాగాలని కోరారు. కళాశాల జాతీయ సేవా పథకం విభాగం డా. ఎమ్. రాంప్రసాద్ , డా.టి. శ్రావణ్ కుమార్ ఈ సెలెక్షన్స్ లో విద్యార్థులు పాల్గొనడానికి ప్రోత్సహించి సమన్వ యపరిచారు.

## పోలేరమ్మ జాతరలో ఎమ్మెల్యే దంపతుల పూజలు



**కోరుకొండ, మార్చి 22 (నిఘా న్యూస్):** కోరుకొండ మండలం గాదరాడ గ్రామంలో శ్రీ పోలేరమ్మ అమ్మవారి ఆలయం పునః నిర్మాణ, విగ్రహ పునః ప్రతిష్ట మహెూత్సవంలో రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ, బత్తుల వెంకటలక్ష్మి. పాల్గొన్నారు. అలాగే శ్రీ పోలేరమ్మ జాతర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కబడ్డీ టోర్నమెంట్ పోటీలలో ఉత్కంఠ భరితంగా జరిగిన పోటీలలో గెలుపొందిన మొదటి, రెండవ, మూడవ విజేతలకు బహుమతులు ప్రధానం చేసిన ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ, బత్తుల వెంకటలక్ష్మి, యువజన నాయకులు తోట పవన్ కుమార్. అనంతరం శ్రీ పోలేరమ్మ జాతర కమిటీ ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ని,బత్తుల వెంకటలక్ష్మిని సత్కరించి అమ్మవారి చిత్రపటాన్ని బహుకరించారు. ఈ కార్యక్రమంలో జనసేన తెలుగుదేశం బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, వీరమహిళలు పాల్గొన్నారు.

## చిలుకా నగర్ మసీదులో ఇఫ్తార్ విందు



**చిలుకానగర్, మార్చి 22 (నిఘా న్యూస్):** రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని చిల్కానగర్ మజీద్ లో శుక్రవారం రాత్రి జరిగిన ఇఫ్తార్ విందులో ఉప్పల్ నియోజకవర్గం సీనియర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎంఎ. జలీల్ పాషా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జలీల్ పాషా మాట్లాడుతూ రంజాన్ మాసంలో ముస్లింలు భక్తిశ్రద్ధలతో ఉపవాసాలు ఉంటారని, దానధర్మాలు చేస్తారని పేర్కొన్నారు. పండుగ అనేది ఏ మతానికి, కులానికి సంబంధించినది అయినా కావచ్చు, దాని వెనుక అద్భుతమైన సందేశం ఉంటుందని తెలిపారు. అలాగే రంజాన్ పండుగ వెనుక కూడా మానవాళికి మంచి చేసే ఉద్దేశం ఉందని, ఇది క్రమశిక్షణను, దాతృత్వాన్ని, ధార్మిక చింతనను ప్రజలకు బోధిస్తుందని స్పష్టం చేశారు. ముస్లింల మత గ్రంథమైన ఖురాన్ ఈ మాసంలోనే ఆవిర్భవించిందని చెప్పుకుంటారని, అందుకే ఈ మాసం ముస్లింలకు అత్యంత పవిత్ర మాసం అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో షరీఫ్,అఫ్రోజ్,రాజేష్, కిరణ్, ఇర్ఫాన్, రఘు, షబ్బీర్,మనం, జంగయ్య, అజ్మత్, రబ్బాని, మల్లేష్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలలో.. ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

**కోరుకొండ, మార్చి 22 (నిఘా న్యూస్):** కొవ్వూరు, వాడపల్లి మహాత్మా జ్యోతిబా పూలే బి సి బాలురు గురుకుల పాఠశాలలో 5 వ తరగతి లోకి ప్రవేశాల కోసం దరఖాస్తు చేసుకునేందుకు గడువును మార్చి 25 తేదీ వరకు రాష్ట్ర ప్రభుత్వం పొడిగించిందని పాఠశాల ప్రిన్సిపాల్ వి.ఆనంద్ రాజు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 40 సీట్లు ఖాళీలకు గాను విద్యార్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు అయన తెలిపారు. ఆసక్తి ఉన్నవారు తప్పనిసరిగా ఆన్ లైన్ లో https://mjpapbcwreis.apcfss.in ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలియ చేశారు. తూర్పు గోదావరి జిల్లాలో ఎంపిక చేసిన పరీక్షా కేంద్రాలలో ఈ ఏడాది ఏప్రిల్ 27న ఎంట్రన్స్ పరీక్షను నిర్వహిస్తామన్నారు.

## మదర్ థెరిస్సా విద్యా సంస్థల వార్షికోత్సవం



**పలమనేరు, మార్చి 22 (నిఘా న్యూస్):** పలమనేరు నియోజకవర్గం గంగవరం మండలంలోని మదర్ థెరిస్సా విద్యా సంస్థల 24వ వార్షికోత్సవ కార్యక్రమానికి పలమనేరు శాసనసభ్యులు ఎన్. అమరనాథ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం ఆయనకు అపూర్వ స్వాగతం తెలియజేశారు. జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించిన ఆయన విద్యార్థులనుద్దేశించి ప్రశంగించారు. ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం, అధ్యాపకులతో పాటు గంగవరం మండల తెలుగుదేశం పార్టీ నాయకులు సోమశేఖర్ గౌడ్, ప్రతాప్ రెడ్డి, ప్రసాద్ నాయుడు, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేడు డా.మహేంద్ర కుమార్ రెడ్డికి వైద్య సేవా రత్న పురస్కారం



**హైదరాబాద్, మార్చి 22 (నిఘా న్యూస్):** ప్రముఖ వైద్యులు, లయన్ డిస్ట్రిక్ట్ 320 ఏ గవర్నర్ మహేంద్ర కుమార్ రెడ్డికి ఆదివారం సుందరయ్య కళానిలయం మెయిన్ హాల్లో సర్వేజనా సుఖినోభవంతు 8వ వార్షికోత్సవం, ఉగాది అవార్డుల ప్రధాన ఉత్సవం సందర్భంగా వైద్య సేవా రత్న జాతీయ స్థాయి పురస్కారం ముఖ్య అతిథిగా జస్టిస్ చంద్రయ్య అందజేయనున్నట్లు సర్వేజనా సుఖినోభవంతు వ్యవస్థాపక అధ్యక్షుడు లయన్ డాక్టర్.సూర్య నారాయణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

# గంగమ్మ గుడి పనుల పూర్తికి టిటిడి నిధులు

### బోర్డ్ ఛైర్మన్ నాయుడు ఎమ్మెల్యే ఆరణి వెల్లడి



**తిరుపతి, మార్చి 22 (నిఘా న్యూస్):** తాతయ్యగుంట గంగమ్మ గుడి పునర్నిర్మాణ పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేస్తామని టిటిడి బోర్డ్ ఛైర్మన్ బిఆర్ నాయుడు, ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు వెల్లడించారు. ఆలయ ఆవరణలో జరుగుతున్న పెండింగ్ పనులను వారు శనివారం పరిశీలించారు. పెండింగ్ పనుల వివరాలను ఈఓ జయకుమార్, ఆలయ,టిటిడి ఇంజినీరింగ్ అధికారులు ఛైర్మన్ బిఆర్ నాయుడు, ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులుకు వివరించారు. రెండు నెలల కిందట టిటిడి ఛైర్మన్ ను కలిసి గంగమ్మ గుడి ఆలయంలో పెండింగ్ పనుల పూర్తికి మూడు కోట్ల తొంభై లక్షల నిధులు కేటాయించాలని కోరినట్లు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. ఆలయంలో పెండింగ్ లో ఉన్న పోటు,ఆలయ ప్రాకారం పనులు, ముఖమండపం, మరుగుదొడ్ల నిర్మాణానికి నిధులు కావాలని కోరినట్లు ఆయన చెప్పారు. దీంతో ఛైర్మన్ బిఆర్ నాయుడు గంగమ్మ ఆలయాన్ని సందర్శించి పనులను పరిశీలించడంతో పాటు అమ్మవారిని దర్శించుకున్నారని ఆయన చెప్పారు. గంగజాతరను తిరుపతి వాసులు ఎంతో సాంప్రదాయబద్ధంగా నిర్వహిస్తారని ఆయన చెబుతూ గత ప్రభుత్వ పాలనలో ఇష్టారీతిన నిర్వహించారని ఆయన విమర్శించారు. గంగమ్మ ఆలయ పెండింగ్ పనుల పూర్తికి ప్రతిపాదనలు అందాయని వీటిపై ఈ నెల 24వ తేదీ బోర్డు మీటింగ్ లో చర్చించి నిర్ణయం తీసుకుంటామని బోర్డ్ ఛైర్మన్ బిఆర్ నాయుడు తెలిపారు. ఇప్పటికే మొదటి విడతలో 3.75 కోట్లు ఆలయ అభివృద్ధికి ఇచ్చినట్లు ఆయన చెప్పారు. గంగమ్మ జాతరను ఎంతో భక్తి భావంతో స్థానికులు జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోందని ఆయన తెలిపారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆలయ పనులు వేగవంతమైయ్యాయని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో శ్యాప్ ఛైర్మన్ రవి నాయుడు, యాదవ సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ నరసింహ యాదవ్, టిటిడి బోర్డు సభ్యులు భానుప్రకాష్ రెడ్డి, డిప్యూటీ మేయర్ ఆర్సీ మునికృష్ణ, కార్పోరేటర్లు ఎస్కే బాబు,నరసింహా ఆచ్చారి, నరేంద్ర, సికె రేవతి, కల్పనా యాదవ్, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మబ్బు దేవనారాయణ రెడ్డి, దంపూరి భాస్కర్ యాదవ్, పులిగోరు మురళీ, మహేష్ యాదవ్, భరణి యాదవ్, హేమంత కుమార్ యాదవ్,దొడ్డరెడ్డి రామకృష్ణా రెడ్డి, దొడ్డరెడ్డి శ్రీనివాసుల రెడ్డి, జనసేన నగర అధ్యక్షులు రాజా రెడ్డి, సుధా,బాబ్జీ, సుభాషిణి, మురళీ, ఆముదాల వెంకటేష్, ఆకేపాటి సుభాషిణి, బీజేపీ తిరుపతి జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్, పొనగంటి భాస్కర్, వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనులను చట్టాలకు దూరం చేస్తున్న అధికారులు

- నిబంధనలకు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు
- ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో సహ చట్టం దరఖాస్తు



**ఇల్లందు, మార్చి 22 (నిఘా న్యూస్):** ఇల్లందు మండలం చల్ల సముద్రం గ్రామపంచాయతీ పరిధిలో 1/70, పెసా చట్టాలకు విరుద్ధంగా వలస గిరిజనేతర్లు నిర్మిస్తున్న అక్రమ ఇండ్ల నిర్మాణాలపై ఆదివాసి సంక్షేమ పరిషత్ మండల శాఖ ఆధ్వర్యంలో, గ్రామపంచాయతీ అనుమతులు ఉన్నాయా లేవా అని రైట్ టు ఇన్ఫర్మేషన్ యాక్ట్ ద్వారా పంచాయతీ కార్యదర్శిని కోరారు. ఈ సందర్భంగా ఆదివాసీ సంక్షేమ పరిషత్ మండల అధ్యక్షులు చింత ఉపేందర్ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో 1970 సంవత్సరం తరువాత వలస వచ్చిన గిరిజనేతరులు అక్రమ ఇండ్ల నిర్మాణాలు ఏర్పాటు చేసి, ఏజెన్సీ ప్రాంతంలోని ఆదివాసి చట్టాలను అపహాస్యం చేస్తున్నారు. జీవోలను మాకు అమలు కాకుండా కోర్టులను ఆశ్రయించి ఆదివాసుల మనుగడ లేకుండా చేస్తున్న ఈ వలస గిరిజనేతలకు ఏజెన్సీ ప్రాంతంలో ఇండ్ల నిర్మాణాలకు అనుమతులు ఇస్తున్న గ్రామ పంచాయతీ సెక్రటరీలను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. 1/70 చట్టానికి విరుద్ధంగా గిరిజనేతరులకు కరెంటు మీటర్లు ఇవ్వొద్దని తహసిల్దార్లకు ప్రాజెక్ట్ అధికారి ఐటీడీఏ భద్రాచలం వారు మెమో లు ఇచ్చినా, అమలు చేయడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. వీరందరి పైన ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో లీగల్ గా ప్రొసీడ్ అవుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గోవర్ధన్, మండల ప్రధాన కార్యదర్శి కిన్నెర కిషోర్, కార్యదర్శి ఈసాల రామచంద్ర,రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# వాల్మీకి బోయలను ఎస్టి జాబితాలో పునరుద్ధరించాలి

### వాల్మీకి సంఘం ఉమ్మడి జిల్లా కన్వీనర్ దేవన్న నాయుడు



**పెబ్బేరు, మార్చి 22 (నిఘా న్యూస్):** రాష్ట్రంలో బీసీ కులాల గణన చేపట్టాలని అసెంబ్లీలో తీర్మానాన్ని ఆమోదించడం చరిత్రాత్మక ఘట్టం అని వాల్మీకి సంఘం ఉమ్మడి జిల్లా కన్వీనర్ మండ్ల దేవన్న నాయుడు అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా బీసీ వర్గాలకు సరైన న్యాయం జరగడం లేదని,ఇందుకు బీసీ కులగణన బీసీలు సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ రంగాల్లో వెనకబడ్డారని, గత ప్రభుత్వాలు పట్టించుకోలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం సామాజిక న్యాయం దిశగా పనిచేస్తుందని అన్నారు అలాగే బిసి కులగణన ఆధారంగా వాల్మీకి బోయలను ఎస్టి జాబితాలో పునరుద్ధరించాలని తెలంగాణ రాష్ట్రంలో వాల్మీకిల జనాభా ఐదు లక్షల 50వేల జనాభా గలదు. వీరిలో నూటికి విద్యావంతులు రెండు శాతం ఉద్యోగులు ఒక శాతం మిగతా నోటికి 97 శాతం బోయలు సామాజికంగా కర్షకులుగా బతుకుతున్నారు. భారత రాజ్యాంగం చట్టం 1951 జీ.ఓ.ఎం. 1527/1951 ప్రకారం వాల్మీకి బోధిలను హిస్టరీగా గుర్తించింది. 1968 వరకు బోయలు ఎస్టీలుగానే ఉన్నాము ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తెలంగాణలోని ఏజెన్సీ ప్రాంతాల్లో మినహా భారతదేశంలోని 94 శాతం రాష్ట్రాలలో వాల్మీకి బోయలను ఎస్సీ లేదా ఎస్టీ జాబితాలో ఉన్నారు. ఆంధ్రప్రదేశ్ తెలంగాణలో బీసీ జాబితాలో ఉన్నారన్నారు. అన్ని రంగాలలో వెనుకబడిన వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేర్చి వారి అభివృద్ధికి ప్రోత్సాహం అందించాలని కోరారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం తూతూ మంత్రంగా అసెంబ్లీలో తీర్మానం చేసి ఒకసారి మైనార్టీ బిల్లు వాల్మీకుల బిల్లు కలిపి మరోసారి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఉన్న మాలి వర్గానికి కూడా ఎస్టి జాబితాలో కలపాలని మరోసారి కేంద్రానికి పంపింది బీఆర్ఎస్ బిజెపి మధ్యలో వాల్మీకులు బలైపోయారని ఆవేదన వ్యక్తపరిచారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ వెంటనే వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి వాల్మీకులపై తన అభిమానం చాటుతూ వనపర్తి పట్టణంలో వివేకానంద చౌరస్తాలో వాల్మీకి విగ్రహ ఆవిష్కరణ చేసి గుడి నిర్మాణానికి శ్రీకారం చుట్టి వాల్మీకి బోయ సామాజిక వర్గానికి అండగా నిలిచాడని మండ్ల దేవన్న నాయుడు ఎమ్మెల్యే మేఘారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే వాల్మీకి బోయలపై దయవుంచి సీఎం రేవంత్ రెడ్డి కేంద్రంపై ఒత్తిడి పెంచి ఎస్టీ జాబితాలో పునరుద్ధరించాలని దేవన్న నాయుడు ప్రభుత్వాన్ని కోరారు.

# ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం

### లింగంపల్లి డివిజన్ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



**శేరిలింగంపల్లి, మార్చి 22 (నిఘా న్యూస్):** శేరిలింగంపల్లి డివిజన్లో అభివృద్ధిలో ఎలాంటి ఆటంకాలు లేకుండా ముందుకు పోతున్నామని డివిజన్ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. నల్లగండ్ల చెరువు నుండి బిహెచ్ఇఎల్ చౌరస్తా ఇండియన్ గ్యాస్ గోడౌన్ నాలా వరకు ఎస్ ఎన్ డిపి అండర్ హెచ్ -సిటీలో భాగంగా రూ. 28 కోట్లు 45 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా చేపడుతున్న ఓపెన్ డ్రైన్ ఆర్ సి సి బెడ్, సైడ్ వాల్స్ నిర్మాణం పనులను సంబంధిత జిహెచ్ఎంసీ అధికారులతో కలిసి శనివారం కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలాల విస్తరణ పనులతో లోతట్టు ముంపు ప్రాంతాలకు శాశ్వత ఉపశమనం అని పేర్కొన్నారు. ఆర్ సి సి బాక్స్ డ్రైన్ పనులు నాణ్యతతో నిర్మించాలని అధికారులను ఆదేశించారు. పనుల్లో జాప్యం జరగకుండా స్థానికవాసులకు ఇబ్బంది కలగకుండా రాబోయే వర్షాకాలంలోపు పరిసర ప్రాంతవాసులకు అందుబాటులోకి తీసుకువచ్చేలా కృషి చేస్తున్నామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసీ ఇంజనీరింగ్ సెక్షన్ డిఈ ఆనంద్, ఏఈ భాస్కర్, ఎస్ఎన్డిపి జిహెచ్ఎంసీ డిఈ రాజు, డివిజన్ అధ్యక్షులు వీరేశం గౌడ్, కే.రాంచందర్, కొండల్ రెడ్డి, నారాయణ, లక్ష్మణ్, బచ్చు రాజు, ఖాజా పాషా, గోవింద్ చారీ, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, గోపాల్ యాదవ్, పవన్, రాము, గోపాల్, సయ్యద్ మీర్ అలీ, అహ్మద్, సుభాష్, యాదగిరి, సురేష్, మహేష్ చారీ, రాజు, వినయ్, స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.

# యంత్రాలతో మరింత మెరుగ్గా పారిశుద్ధ్య పనులు

### తిరుపతి మున్సిపల్ కమిషనర్ ఎన్.మౌర్య



**తిరుపతి, మార్చి 22 (నిఘా న్యూస్):** నగరంలో పారిశుద్ధ్య పనులు మరింత మెరుగ్గా చేపట్టేందుకు యంత్రాలను వినియోగిస్తున్నామని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అన్నారు. శనివారం ఒకటవ వార్డులోని తిరుమల రెడ్డి నగర్, గోదాదేవి మార్గం తదితర ప్రాంతాల్లో హెల్త్ , ఇంజినీరింగ్, ప్లానింగ్ అధికారులతో కలసి నూతనంగా కొనుగోలు చేసిన స్విపింగ్ యంత్రాలతో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో పారిశుద్ధ్య పనులు మరింత మెరుగ్గా చేపట్టేందుకు రెండు స్వీపింగ్ యంత్రాలు కొనుగోలు చేశామని అన్నారు. గ్యాస్ తో నడిచే మూడు ఆటోలను ఏజి అండ్ పి సంస్థ విరాళంగా ఇచ్చారని అన్నారు. మాస్టర్ ప్లాన్ రోడ్లు తదితర ప్రాంతాల్లో స్వీపింగ్ యంత్రాల ద్వారా త్వరగా స్వీప్ చేయాలని అన్నారు. అలాగే ప్రతి రోజూ ఇంటింటికీ చెత్త వాహనం వెళ్లేలా ప్రత్యేక అధికారులు ప్రణాళికలు సిద్ధం చేయాలని అన్నారు. కాలువల్లో, రోడ్లపైన చెత్త వేయకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. డ్రైనేజీ కాలువల్లో చెత్త నిలిచిపోకుండా తగు చర్యలు చేపట్టాలని అన్నారు. కమిషనర్ వెంట అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డిసిపి మహాపాత్ర, రెవెన్యూ అధికారి సేతుమాధవ్, డి.ఈ.రమణ, మధు, ఏసిపి మూర్తి, సర్వేయర్ కోటేశ్వర రావు, శానిటరీ సూపర్ వైజర్ సుమతి తదితరులు ఉన్నారు.

## దేవాలయాలకు శ్రీవాణి ట్రస్ట్ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే



**కోరుకొండ, మార్చి 22 (నిఘా న్యూస్):** రాజానగరం నియోజకవర్గంలో నూతనంగా నిర్మించే పలు ఆలయాలకు తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీవాణి ట్రస్ట్ ద్వారా మంజూరు అయిన 8.29 లక్షల రూపాయలను సంబంధిత ఆలయాలకు చెందిన కమిటీ సభ్యులకు, ఆయా గ్రామాల కూటమి నాయకులు, ఎండోమెంట్ డిపార్ట్మెంట్ ఈవో సమక్షంలో అందజేసిన రాజానగరం నియోజకవర్గం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ. సీతానగరం మండలం సీతానగరం గ్రామం బిసి కాలనీలో గల శ్రీ జ్ఞానోదయ రామాలయం నిర్మాణానికి రూ. 3.33 లక్షలు కోరుకొండ మండలం బొల్లెద్దుపాలెం గ్రామం బిసి కాలనీలో శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయ నిర్మాణానికి రూ.4.96 లక్షలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన తెలుగుదేశం బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## రౌడీ షీటర్ హత్య కేసులో నిందితుల అరెస్టు




**విశాఖపట్నం, మార్చి 22 (నిఘా న్యూస్):** నాలుగేళ్ల క్రితం సంచలనం సృష్టించిన రౌడీషీటర్ హత్య కేసును విశాఖ పోలీసులు ఎట్టకేలకు చేదించారు. పాత కక్షల నేపథ్యంలో రౌడీ షీటర్ తెలగల శ్రీను ప్రత్యర్ధులు దారుణంగా హత్య చేశారన్నారు. పలు కోణాల్లో అప్పటినుంచి కేసు దర్యాప్తు చేసిన పోలీసులు ఎట్టకేలకు నిందితులు తారక్ గణేశులను శనివారం అరెస్ట్ చేశారు. శనివారం సీపీ శంకబ్రత భాగ్చి కేసు దర్యాప్తు వివరాలు వెల్లడించారు. నిందితులను రిమాండ్ కు తరలిస్తామన్నారు.

## ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు

### తూప్రాన్ డిఎస్పి వెంకటరెడ్డి



**వెల్దుర్తి, మార్చి 22 (నిఘా న్యూస్):** వెల్దుర్తి మండలం లోని మెల్లూర్ గ్రామానికి చెందిన దాసరి బాబు (32) కులం ఎస్సీ మాల అదే గ్రామానికి చెందిన పిట్ల దేవరాజు కులం ముదిరాజ్, పిట్ల పోచయ్య తండ్రి విట్టల్, కులం ముదిరాజ్, శాకం నాగులు, కాంచన్పల్లి గొండయ్యలు మధ్యాహ్న సమయంలో ఒక కొట్టంలో మద్యం సేవిస్తుండగా దాసరి బాబుకు పిట్ల దేవరాజు మూడు వందల రూపాయల బాకీ అడిగారు. ఆ డబ్బులు తిరిగి ఇవ్వాలని అడుగగా పిట్ల దేవరాజు, పిట్ల పోచయ్య లు దాసరి బాబుని భూతు మాటలు తిడుతూ కట్టెలతో విచక్షణ రహితంగా కొట్టినారని శుక్రవారం ఫిర్యాదు చేయగా ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయడం జరిగింది. ఈ కేసు పూర్తి వివరాలను సేకరించుటకు గాను తూప్రాన్ డీఎస్పీ వెంకట్ రెడ్డి మెల్లూర్ లోని ఘటన స్థలనికి వచ్చి సాక్షులను విచారించడం జరిగింది. ఇందులో సిఐ, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## పెండింగ్ పనులు పూర్తి చేయండి



**వలిగొండ, మార్చి 22 (నిఘా న్యూస్):** వలిగొండ మండలం వేములకొండ గ్రామం గత ప్రభుత్వం మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి మంజూరు చేసిన సిసి రోడ్లను వేములకొండ గ్రామంలో, ఎమ్మెల్యే కుంభ అనిల్ కుమార్ రెడ్డి పూర్తి చేసినందుకుకృతజ్ఞతలు తెలిపారు. గత ప్రభుత్వం (డి.ఎం.ఎఫ్) నిధుల నుండి మురారి శెట్టి లింగయ్య బావి నుండి గోపరాజుపల్లి వరకు 10 లక్షలు నిధులు, (డి.ఎం.ఎఫ్) నిధుల నుండి అంబేద్కర్ భవనం ఐదు లక్షలు మంజూరు చేశారు. ఈ పనులను పూర్తి చేయవలసిందిగా కోరారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కు ప్రహరీ గోడ సబ్ సెంటర్ గత మాజీ ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి మంజూరు కాబడినది ఇట్టి పనిని పూర్తి చేయాలని, గత మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి మత్స్యాద్రి వేములకొండ ఆరూరి పేరిట కొత్త మండలానికి డ్రాఫ్ట్ నోటిఫికేషన్ తెచ్చారు. ఇట్టి మండలానికి మత్స్యాద్రి వేములకొండ పేరు ఏర్పాటు చేయాలని వేములకొండ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఆకుల వెంకన్నవిజ్ఞప్తి చేశారు.

## సాయం అందజేసిన చిన్ననాటి మిత్రులు



**వలిగొండ, మార్చి 22 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం వేములకొండ గ్రామానికి చెందిన పులిపలుపుల నగేష్ ఇటీవల మృతి చెందారు. ఆయనతో కలిసి చదువుకున్న చిన్ననాటి మిత్రులు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, మేము అండగా ఉంటామని ధైర్యం చెప్పి వారికి 30 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్నేహితులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ,బీసీ రిజర్వేషన్ బిల్లుపై విజయోత్సవ ర్యాలీ

**నాగారం, మార్చి 22 (నిఘా న్యూస్):** కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అన్ని హమీలను పూర్తి స్థాయిలో అమలు చేస్తుందని కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రెష్ యాదవ్ అన్నారు. మేడ్చల్ నియోజకవర్గం నాగారం మున్సిపల్ పరిధిలోని నాగారం చౌరస్తా నుండి దమ్మాయిగూడ మున్సిపాలిటీ రాజీవ గాంధీ విగ్రహం వరకు నాగారం, దమ్మాయిగూడ మున్సిపాలిటీ కాంగ్రెస్ అధ్వర్యంలో బీసీ రిజర్వేషన్ల బిల్లు,ఎస్సీ వర్గీకరణలకు చట్టబద్ధత కల్పించిన సందర్భంగా విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా తోటకూర వజ్రెష్ యాదవ్ పాల్గోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వజ్రెష్ యాదవ్ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి సర్కారు ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హమిని నెరవేర్చడానికి కృషి చేస్తుందని అన్నారు. కామారెడ్డి డిక్లరేషన్, చెవేళ్ల డిక్లరేషన్ లో భాగంగా బీసీ బిల్లుకు చట్టబద్ధత, ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ కు చట్టబద్ధత కల్పించడంలో రేవంత్ రెడ్డి సర్కారు పూర్తి స్థాయిలో విజయవంతం అయ్యిందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాగారం మున్సిపాలిటీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి, దమ్మాయిగూడ మున్సిపాలిటీ అధ్యక్షుడు ముప్పు రామారావు, కీసర మండల్ అధ్యక్షులు కోళ్ల కృష్ణ యాదవ్, మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు ఈగ శ్వేత, నాగారం మున్సిపాలిటీ వైస్ ఛైర్మెన్ మల్లేష్ యాదవ్, దమ్మెగూడ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డి, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొమ్మకు అజయ్, మేడ్చల్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోటకూర రాహుల్ యాదవ్, దమ్మాయిగూడ మున్సిపాలిటీ మహిళా అధ్యక్షురాలు జూపల్లి శోభారాణి, నాగారం, దమ్మెగూడ మున్సిపాలిటీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రవణ్ రెడ్డి,అఖిలేష్, కీసర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వినోద్,నాగారం, దమ్మెగూడ మున్సిపాలిటీ,మాజీ కౌన్సిలర్లు, యూత్ కాంగ్రెస్,మహిళా కాంగ్రెస్, ఎస్సి.సి సెల్ బీసీ సెల్, మైనారిటీ సెల్ మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





తమ పెళ్లిరోజు సందర్భంగా గోల్నాక డివిజన్ కార్పొరేటర్ దూసరి లావణ్య గౌడ్ దంపతులు బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ ను శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ దంపతులను కేసిఆర్ ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.

*-అంబర్ పేట, మార్చ్ 22 (నిఘా న్యూస్):*

## జీవుల మనుగడ కోసం జలం పోస్టర్ ఆవిష్కరణ



**కరీంనగర్, మార్చి 22 (నిఘా న్యూస్):** జీవుల మనుగడ కోసం జలం గోడప్రతి ని మానేరు పర్యావరణ సమితి, సర్వోదయ సేవా సమితి, కరీంనగర్ జిల్లా ఆవోప ల బాధ్యులు ఆవిష్కరించారు. శనివారం స్థానిక వైశ్య భవన్ లో మానేరు పర్యావరణ సమితి, సర్వోదయ సేవా సమితి, కరీంనగర్ జిల్లా ఆవోపా ల బాధ్యులు తోట లక్ష్మణ్ రావు, గంజి స్వరాజ్ బాబు, కన్న కృష్ణ, సామనారాయణ, కొమురవెల్లి వెంకటేశం హాజరై మాట్లాడారు భూగర్భ జలాలను పెంచడం, వర్షపు నీటిని ఒడిసిపట్టి ఆ నీటిని సక్రమంగా వినియోగించడం, దుర్వినియోగాన్ని అరికట్టడం, అంతేగాక నీటి విలువను తెలియజేస్తూ భావితరాలకు తాగు, సాగునీరు లభ్యంగా ఉండే విధంగా చూసుకోవాలనీ, ప్రతి ఒక్కరు బాధ్యతగా మొక్కలు నాటి వాటి సంరక్షణ చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టి. దశరథం, కొత్త ప్రకాష్, రామేశం, శేఖర్, శివ కుమార్, సుదర్శన్, నవీన్ తదితరుల పాల్గొన్నారు.

## అరెస్ట్ చేయడం సరైన పద్ధతి కాదు: సుద్దాల




**వలిగొండ, మార్చి 22 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో ఎలాంటి పిలుపులు లేకున్నా, తెల్లవారుజామున ఏఐవైఎఫ్ నేతలను అరెస్టు చేయడం జరిగినది. ఈ సందర్భంగా వలిగొండ మండల కేంద్రంలోని ఏఐవైఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి సుద్దాల సాయికుమార్ మాట్లాడుతూ ప్రభుత్వంతో సానుభూతిగా ఉన్నా కూడా ఏఐవైఎఫ్ నాయకులను అరెస్టు చేయడం ఏమిటని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వాల మాదిరిగానే ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వం అదే మాదిరిగా అక్రమ అరెస్టు చేయటం ఏమిటని ప్రశ్నించారు. ప్రశ్నించే గొంతులను అణిచివేసే ధోరణిలను అవలంబించడం మానుకోవాలని ప్రజా పాలనపై దృష్టి సారించి ప్రజా సమస్యలు తీర్చాలని అన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన మైనంపల్లి



**మల్కాజిగిరి, మార్చ్ 22 (నిఘా న్యూస్):** వినాయక్ నగర్ డివిజన్ పరిధి లోని జె జె నగర్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ధర్మేష్ యాదవ్ కుమారుడు, కోడలును మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత రావు ఆశీర్వదించారు. ఇటీవలే వీరి వివాహం ఘనంగా జరిగింది.వివాహ సమయంలో తాను నగరంలో లేక పోవడంతో వీరి వివాహానికి మైనంపల్లి హన్మంతరావు హాజరు కాలేదు. శనివారం ఆయన నేరేడ్ మెట్ జె జె నగర్ లోని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ధర్మేష్ యాదవ్ నివాసానికి వెళ్ళి, నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్, లక్ష్మీకాంత్ రెడ్డి,ఎస్ ఆర్ ప్రసాద్, బాబు, సత్యనారాయణ, పిట్టల నాగరాజ్, రాందాస్ సంతోష్ ముదిరాజ్, వినోద్ యాదవ్, బాలరాజు యాదవ్, రఘుయాదవ్,ఆశ, తదితరులు పాల్గొన్నారు.

## జల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

### స్థానిక సంస్థల జిల్లా కలెక్టర్ సంచిత్ గ్యాంగ్వర్




**నారాయణపేట, మార్చ్ 22 (నిఘా న్యూస్):** భూగర్భ జలాలను సంరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పై ఉందని స్థానిక సంస్థల జిల్లా కలెక్టర్ సంచిత్ గ్యాంగ్వర్ అన్నారు. శనివారం జిల్లా భూగర్భ జలవనరుల శాఖ ఆద్వర్యంలో జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో ప్రపంచ జలవనరుల దినోత్సవం 2025 సందర్భంగా ఎం.పి.డి. ఓ.లు,తహశీల్దార్ లు,ఎం.పి. ఓ.లకు నిర్వహించిన వర్క్ షాప్ లో స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ జల దినోత్సవం హిమానీనదాల సంరక్షణ అనే అంశంతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రపంచ నీటి దినోత్సవంలో భాగంగా భూగర్భ జలాలు వెలికితీత నియమాలు -202,3 నీటి సంరక్షణ , స్థిరమైన నీటి నిర్వహణ ప్రాముఖ్యత గురించి అవగాహన పెంచడానికి వివిధ వాటాదారులు, అధికారులు సభ్యులను ఒకచోట చేర్చి వర్క్ షాప్ ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

# నేడు ధర్మపురికి రానున్న విప్ అడ్లూరి

**ధర్మపురి, మార్చి 22 (నిఘా న్యూస్):** నియోజకవర్గంలోని ధర్మారం మండలం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు.చట్ట సభల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్,ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదింపచేసి మొదటి సారిగా ధర్మపురి నియోజకవర్గనికి విచ్చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వ విప్,ధర్మపురి శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు ఘనస్వాగతం పలకడం జరుగుతుందన్నారు. ఆదివారం ధర్మారం మండల కాంగ్రెస్, యువజన కాంగ్రెస్,బిసి సంఘాలు, ఎస్సీ సంఘాల అద్వర్యంలో పత్తిపాక ఎక్స్ రోడ్ నుండి రాజరంపల్లి ఎస్ఆర్ గార్డెన్ వరకు 500 బైక్ లతో ర్యాలీ నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం ఎస్ఆర్ గార్డెన్ రాజరంపల్లి నందు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలుపుతూ కృతజ్ఞత సభ నిర్వహించడం జరుగుతుందన్నారు. కావున పెద్ద ఎత్తున బిసి సంఘాలు, ఎస్సీ సంఘాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,పెద్ద ఎత్తున తరలి రావాలని కోరారు. ఈ సమావేశంలో ఏఎంసి చెర్మెన్ రూప్లనాయక్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాగిరెడ్డి తిరుపతి రెడ్డి,వైస్ చెర్మెన్ ఆరిగే లింగయ్య,యూత్ అధ్యక్షుడు సోగాల తిరుపతి, మాజీ ఏఎంసి చైర్మన్ కొత్త నరసింహులు, డైరెక్టర్ కాంపెల్లి రాజేశం, ఉతెం రాజయ్య,సంతోష్,ఏదుల్ల. అంజయ్య,మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.






కాచిగూడ డివిజన్ కార్పొరేటర్ కన్నె కుమార్ రమేష్ యాదవ్ జిహెచ్ఎంసి కమిషనర్ ఇలంబర్తిని శనివారం కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా డివిజన్ అభివృద్ధి, పెండింగ్ పనులపై కార్పొరేటర్ కమిషనర్ తో చర్చించారు.

*-అంబర్ పేట, మార్చ్ 22 (నిఘా న్యూస్):*

# గాలి ఎంత అవసరమో, నీరు అంతే అవసరం

### నీటి పరిరక్షణ సామాజిక బాధ్యత

### ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శాంసన్



**క్రోసూరు, మార్చి 22 (నిఘా న్యూస్):** నీరు ప్రకృతిలో ఉన్న సమస్త జీవులకు ప్రాణాధారమని పల్నాడు జిల్లా క్రోసూరు మండలం ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శాంసన్ అన్నారు. శనివారం ప్రపంచ జల దినోత్సవం పురస్కరించుకొని క్రోసూరులో ఆయన మాట్లాడుతూ ప్రకృతి సమస్త జీవులకు ప్రసాదించిన ఒక అపురూపమైన పదార్థం అన్నారు మనిషి జీవించడానికి గాలి ఎంత అవసరమో నీరు కూడా అంతే అవసరం అన్నారు. నీరే లేకపోతే పచ్చని చెట్లు, పారే నదులు, జీవులు, మహా సముద్రలు ఏమీ ఉండవు అన్నారు. అమూల్యమైన నీటి విలువను తెలుసుకోవడానికి నీటిని వృధా చేయకుండా అవగాహన కల్పించడానికి ఐక్యరాజ్యసమితి 1993 నుంచి ప్రతి సంవత్సరం మార్చి 22న అంతర్జాతీయ జల దినోత్సవంగా గుర్తించిందన్నారు. నీరు మూడు రూపాలలో ఘన రూపము అంటే మంచు గడ్డల రూపంలోనూ, ద్రవరూపం, సముద్రాలు, నదులు, తటాకములు మొదలగునివి వాయు రూపంలో భూ మండలంపై 71 శాతానికి పైగా ఆవరించి ఉంది. నీటితో జీవం అంకురించింది. ప్రకృతి మనుగడ నీటితోనే కొనసాగుతుంది. జీవవైవిధ్య పరిరక్షణ, జీవం జలంతో సాధ్యమవుతుంది ఇవన్నీ తెలిసిన నీటి వృధా చేయటం దారుణం నీటి వనరులను వ్యర్థాలతో కలుషితం చేయటం సమంజసం కాదు నీటి సంరక్షణలో భాగంగా ఉన్న నీటిని సద్వినియోగం చేసుకోవటం, వృధాను అరికట్టడం, పొదుపుగా వాడటం, పునర్వినియోగం తదితరాలన్నింటికీ ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉంది.

## మహాసేన రాజేష్ కుటుంబానికి పరామర్శ



**కోరుకొండ, మార్చి 22 (నిఘా న్యూస్):** మహాసేన రాజేష్ తండ్రి సరిపెల్ల సాధు సుందర్ సింగ్ మృతి పట్ల సిపిఐ ఎంఎల్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి పలివెల వీరబాబు సంతాపం తెలియజేశారు. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం ఉత్తర కంచి గ్రామంలో శనివారం మహాసేన రాజేష్ కుటుంబాన్ని పరామర్శించారు. ఇటీవల సరిపెల్ల సాధు సుందర్ సింగ్ అనారోగ్యంతో కన్నుమూసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో పలివెల వీరబాబు రాజేష్ ఇంటికి వెళ్లి ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా, వీరబాబు మాట్లాడుతూ సాధు సుందర్ సింగ్ ఒక మంచి వ్యక్తి ఆయన మరణం బాధాకరం. ఈ దుఃఖ సమయంలో మహాసేన రాజేష్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# విద్యార్థులకు సిపిఆర్ శిక్షణ

**తిరుపతి, మార్చి 22 (నిఘా న్యూస్):** గుండె జబ్బును అరికట్టడానికి హార్ట్ ఎటాక్ సి పి ఆర్ పద్ధతిలో విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు డాక్టర్లు వైద్య సిబ్బంది అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బాలాజీ నర్సింగ్ హోమ్ చైర్మన్ డాక్టర్ ఎలమంచిలి ప్రవీణ్ పాల్గొన్నారు. శనివారం తిరుపతి టి పి పి యం హై స్కూల్( విష్ణు నివాసం దగ్గర) జూనియర్ ఛాంబర్ ఇంటర్నేషనల్ వారిచే సి పి ఆర్( కార్డియో పల్మనరీ రెస్పిరేషన్) ట్రైనింగ్ ప్రోగ్రామ్ జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బాలాజీ నర్సింగ్ కాలేజీ చైర్మన్ డాక్టర్ ఎలమంచిలి ప్రవీణ్ హాజరైనారు. ఆయన మాట్లాడుతూ సిపిఆర్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ వైద్యులతో పాటు ప్రతి మెడికల్ సిబ్బంది విద్యార్థిని విద్యార్థులకు ట్రైనింగ్ ఇవ్వడం జరుగుతుంది. అలాగే ఈ మధ్యకాలంలో జిల్లాలో అవగాహన కల్పించడానికి ప్రతి హోటల్ నందు అలాగే పోలీస్ వ్యవస్థ లాంటి రెస్క్యూ టీమ్స్ కి అవగాహన, ట్రైనింగ్ ప్రోగ్రాములు ఇవ్వడం జరుగుతుందని దానిలో భాగంగా ప్రతి పౌరునికి, విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని దానిలో భాగంగా జూనియర్ ఛాంబర్ ఇంటర్నేషనల్ వారు స్కూల్స్ నందు ఇటువంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు.ఈ సందర్భంగా జెసి, ఎస్ రత్న శేఖర్ మాట్లాడుతూ సడన్గా ఎవరైనా కుప్ప కూలినప్పుడు అపస్మారిక స్థితిలో చికిత్స అందించడం ఏమాత్రం ఆలస్యమైనా ప్రాణాలు గాలిలో కలిసిపోతాయి. ఇలాంటి పరిస్థితుల్లో గుండెపోటు బాధితులను కాపాడేందుకు ఉన్న తక్షణ మార్గం సిపిఆర్ ఈ అత్యవసర చికిత్స ద్వారా బాధితుల ప్రాణాలను కాపాడేందుకు ఎక్కువ అవకాశాలు ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బి.మధుసూదన్ రెడ్డి,జెసి గుణశేఖర్, ఆనంద్ హెడ్మాస్టర్, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా వెంకటేశ్వర స్వామి తిరుణాళ్ల మహొత్సవం







**బెల్లంకొండ, మార్చి 22 (నిఘా న్యూస్):** బెల్లంకొండ నాగిరెడ్డిపాలెం గ్రామాల మధ్య కొండపై వెలసి ఉన్న వెంకటేశ్వర స్వామి తిరుణాల మహొత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని తమ కోరికలు తీర్చుకున్నారు స్వామివారికి ప్రత్యేక పూజలు కానుకలు సమర్పించారు.ఈ సందర్భంగా పండుగ పురస్కరించుకొని నిర్వహించారు మహా అన్నదాన,కార్యక్రమం, బండ ఎత్తుడు కార్యక్రమం నిర్వహించి విచేతలకు బహుమతులు ఆలయ ధర్మకర్త భూక్యగోపాల్ నాయక్ అందజేశారు. ఈకార్యక్రమంలో భక్తులు స్థానిక ప్రజలు పరిసర ప్రాంతాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని తమ కోరికలు తీర్చుకున్నారు.

# బిఆర్ఎస్వి నాయకుల ముందస్తు అరెస్టు

**ధర్మపురి, మార్చి 22 (నిఘా న్యూస్):** నియోజకవర్గంలోని బిఆర్ఎస్వి విద్యార్థి సంఘాల నాయకులను ముందస్తుగా ధర్మారం పోలీసులు అరెస్టు చేయడం అప్రజాస్వామికమని బిఆర్ఎస్వి మండల అధ్యక్షుడు దేవి వంశీ అన్నారు.ఈ సంధర్భంగా వంశీ మాట్లాడుతూ సామాజిక,ప్రజా ఉద్యమాలకు వేదిక అయిన ఓయూలో విద్యార్థుల నిరసన కార్యక్రమాలు రద్దు చేయడం అన్యాయమన్నారు.విద్యా శాఖను ముఖ్యమంత్రి దగ్గర పెట్టుకొని యూనివర్సిటీల స్వయంప్రతిపత్తి ని రద్దు చేయాలనే కుట్రలు మానాలని డిమాండ్ చేశారు.ఏ ముఖ్యమంత్రి కూడా ఇలాంటి నిర్బంధాలను కొనసాగించలేదు. తెలంగాణ సమస్యలమీద మాట్లాడితే కేసులా,ఇదేనా ఇందిరమ్మ రాజ్యం అన్నారు.తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ లో విద్యారంగానికి కేవలం 7.5 శాతం నిధులను మాత్రమే కేటాయించడం సిగ్గు చేటు అన్నారు.ప్రజా పరిపాలన మరిచి అణచివేసే పనిలో సర్కార్ ఉందని ఎద్దేవా చేసారు.విద్యార్థి,నిరుద్యోగ సమస్యలపై పోరాడుతున్న విద్యార్థి సంఘాల నాయకులను అరెస్టులు చేయడం విశ్వవిద్యాలయల్లో నిర్బందాలు విధించడం అప్రజాస్వామికం అన్నారు.ఎన్ని అక్రమ కేసులు పెట్టి మాపై ఉక్కుపాదం మోపిన విద్యార్థి,నిరుద్యోగ సమస్యలపై బిఆర్ఎస్వి అలుపెరుగని పోరాటం చేస్తుందని తెలిపారు. నిరుద్యోగ యువతకు జాబ్ క్యాలెండర్ ముచ్చట అటకెక్కిందని స్కాలర్షిప్,ఫిజు రియంబర్స్మెంట్ అమలు చేయలేక విద్యార్థుల జీవితాలతో చెలగాటమడుతున్నారన ప్రభుత్వంపై తీవ్ర నిరసన వ్యక్తం చేశారు.సోషల్ మీడియా కన్వీనర్ దేవి నళినికాంత్, పట్టణ యూత్ అధ్యక్షుడు చిదుగు సంపత్ ఉన్నారు.




## శిల్పారామంలో నృత్య ప్రదర్శనలు

**శేరిలింగంపల్లి, మార్చ్ 22 (నిఘా న్యూస్):** వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం ఆంఫి తేయేటరలో నిర్వహించిన భరతనాట్యం కూచిపూడి నృత్య ప్రదర్శనలు ఎంతగానో అలరించాయి. నిత్య ఆనంద రామ్ శిష్య బృందం భరతనాట్య ప్రదర్శనలో రంగపూజ, గణేశా కౌతం, కీర్తనం, మూషిక వాహన, గణేష్ భజన, శబ్దం, ముద్దుగారేయ్ యశోద, తోదయమంగళం, మొదలైన అంశాలను ఐషు, తేజస్విని, శ్రేయ, ఆద్య, హర్షిత, యశస్వి, ప్రశస్తి, శాన్వి, వలిక, క్రిష, త్రిశిక మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు. కూచిపూడి నృత్య ప్రదర్శనలో సునీతా దివాకరుని శిష్య బృందం శ్రీవిఘ్నరాజం భజే, దశావతర శబ్దం, హిమగిరి తనఏహ్, బ్రహ్మ మొక్కటే, రామాయణ శబ్దం మొదలైన అంశాలను ఆపేక్ష, ఆరోహి, ధన్విక, నిత్యాహేమా, పరిణిక, రిత్విక, రుషిక, సాన్విత, శాన్వి, స్తోత్ర, స్రుతి, తన్వి మొదలైన వారు ప్రదర్శించారు.

# గుర్తు తెలియని నవజాత శిశువు మృతదేహం

**శేరిలింగంపల్లి, మార్చి 22 (నిఘా న్యూస్):** గుర్తు తెలియని నావజాత శిశువు మృత దేహం లభ్యమైన సంఘటన మాదాపూర్ పోలీస్ స్టేషన్లో పరిధిలో చోటు చేసుకుంది. ఇన్స్పెక్టర్ కృష్ణమోహన్ తెలిపిన వివరాల ప్రకారం మాదాపూర్లోని మెడికవర్ ఉమెన్స్ అండ్ చైల్డ్ హాస్పిటల్ ప్రక్కన గల బస్టాప్ ముందర ఉన్న డ్రైనేజీ వద్ద శనివారం తెల్లవారుజామున మెడికల్ హాస్పిటల్ సెక్యూరిటీ సిబ్బంది ఒకరు నమాజ్ కోసం వెళ్తుండగా ఒక గుర్తు తెలియని నవజాత మగ శిశువు మృతదేహాన్ని గుర్తించారు. ఈ సందర్భంగా తన హాస్పిటల్ లోని డ్యూటీ డాక్టర్ కు జరిగిన విషయం చెప్పగా, వెంటనే డ్యూటీ డాక్టర్ సంఘటన స్థలానికి వెళ్లి అట్టి నవజాత మగ శిశువు మృతదేహాన్ని పరిశీలించి అప్పటికే మృతి చెందినట్లు గమనించారు. వెంటనే మాదాపూర్ పోలీస్ వారికి సమాచారం ఇవ్వగా పోలీసు వారు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించి, ఇట్టి మృతదేహం రాత్రి పడిన వర్షానికి కొట్టుకొని వచ్చి హాస్పిటల్ బస్ స్టాప్ ముందర ఉన్న డ్రైనేజీ వద్ద చెత్తతో పాటు ఆగినట్లు తెలుస్తుంది. తదుపరి పోలీసు వారు మృతదేహాన్ని ఉస్మానియా హాస్పిటల్ మార్చురీకి తరలించారు. ఈ ఘటనపై అందిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# పెబ్బేరులో చల్ల బడిన వాతావరణం



**పెబ్బేరు, మార్చి 22 (నిఘా న్యూస్):** ఈ ఏడాది అధిక ఉష్ణోగ్రతతో ఉక్కిరిబిక్కిరైనా జనాలకు ఉపశమనంగా శనివారం పెబ్బేరు మండల కేంద్రంలోని ఆయా గ్రామాల్లో కురిసిన వర్షం చిరు జల్లులతో పెబ్బేరు పట్టణ కేంద్రంతో పాటు ఆయా గ్రామాల ప్రజలకు సేద తీర్చింది. ఈ ఏడాది అధిక ఉష్ణోగ్రతతో ఉక్కిరి బిక్కిరైనా మండల ప్రజలు చల్లని వాతావరణంతో ఉపశమనం పొందుతున్నారు. మండలంలో అక్కడక్కడ తేలికపాటి చిరుజల్లులు కురిసి వాతావరణం అంతా చల్లగా మారింది. ఇప్పటివరకు వేసవి స్థాపంతో ఉక్కిరిబిక్కిరి అయిన మండల ప్రజలు ఇప్పుడు కురుస్తున్న వర్షం జల్లులతో సేద తీర్చుకుంటున్నారు. మండలంలో వర్షం కురవడంతో రైతులు, ఈ వర్షంతో ప్రజలు సంతోషం వ్యక్త పరిచారు.

# మెట్రోరైల్ సమయం పొడిగింపు

## ఐపీఎల్ మ్యాచ్‌ల సందర్భంగా నిర్ణయం

**హైదరాబాద్, మార్చి 22 (నిఘా న్యూస్):** హైదరాబాద్ మెట్రో రైలులో ప్రయాణించే పాసింజర్స్‌కు సమయాన్ని పొడిగిస్తూ యాజమాన్యం నిర్ణయం తీసుకుంది. ఇప్పటివరకు లాస్ట్ మెట్రో రైలు నైట్ 11 గంటలకు బయలుదేరి 12 గంటలకు గమ్యస్థానానికి రీచ్ అవుతుంది. ఇకపై చివరి మెట్రో రైలు 12 గంటల 15 నిమిషాలకు బయలుదేరి 1:10 నిమిషాలకు గమ్యం చేరుకోనుంది. అయితే ఇక్కడో ట్విస్ట్ ఉంది. నాగోల్, ఉప్పల్ స్టేడియం, ఎన్‌జీఆర్ఐ స్టేషన్‌లలో మాత్రమే ఈ సదుపాయం అందుబాటులో ఉంటుంది. దీంతో ఉప్పల్ స్టేడియంలో జరిగే ఐపీఎల్ మ్యాచులు వీక్షించేవారికి.. ఆ మార్గాల గుండా ప్రయాణించేవారికి ఈ సౌకర్యం ఉపయోగకరం. మార్చి 22న నుంచి–2025 సీజన్ స్టార్ట్ అవుతున్న క్రమంలో మెట్రో ఈ సౌకర్యాన్ని కల్పించింది. మార్చి 22 నుంచి ఈ ఐపీఎల్ సీజన్ ముగిసేవరకు ఆ స్టేషన్స్ గుండా లాస్ట్ ట్రైన్స్.. రాత్రి 12.15 గంటలకు స్టార్ట్ అయ్యి.. 1.10 గంటలకు గమ్యస్థానాలకు చేరుకుంటాయని మెట్రో యాజమాన్యం వెల్లడిరచింది. భారత్‌లో బిగ్ క్రికెట్ ఫెస్టివల్ "ఐపీఎల్–2025" మార్చి 22 నుంచే స్టార్ట్ అవుతోంది. ఫస్ట్ మ్యాచ్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్, రాయల్ ఛాలెంజర్స్ జట్లు తలపడుతున్నాయి. తెలంగాణలోని ఐపీఎల్ అభిమానులకు ఈసారి మాములు బోనాంజా కాదు.. ఉప్పల్‌లోని రాజీవ్ గాంధీ స్టేడియం ఈ సీజన్‌లో మొత్తం 9 మ్యాచ్‌లకు ఆతిథ్యమిస్తోంది. హైదరాబాద్‌లో జరగనున్న 9 మ్యాచుల్లో 7 లీగ్ మ్యాచ్‌లు కాగా.. ప్లేఆఫ్స్ మ్యాచ్‌లు 2 ఉన్నాయి. ఉప్పల్‌లో ఈ ఆదివారం జరిగే తొలి మ్యాచ్‌లో హెూమ్ టీమ్ సన్‌రైజర్స్.. రాజస్థాన్ రాయల్స్‌తో తలపడుతుంది. తొలి మ్యాచ్ మధ్యాహ్నం ప్రారంభమవుతుండగా.. హైదరాబాద్‌లో జరిగే మిగిలిన మ్యాచ్‌లన్నీ రాత్రి 7.30 గంటలకు స్టార్టవుతాయి. ఉప్పల్ వేదికగా సన్‌రైజర్స్ హైదరాబాద్ మార్చి 27న లక్నో, ఏప్రిల్ 6న గుజరాత్, ఏప్రిల్ 12న పంజాబ్, ఏప్రిల్ 23న ముంబై, మే 5న ఢల్లీ, మే 10న కోల్‌కతా టీమ్స్‌తో తలపడుతుంది. ఇక మే 20న క్వాలిఫయర్–1, మే 21న ఎలిమినేటర్ మ్యాచ్‌లు ఉప్పల్‌లో జరుగుతాయి.

# ఉప్పల్ నారపల్లి...ఎలివేటెడ్ కారిడార్ పనులను వెంటనే పూర్తి చేయాలి

## సిపిఎం రాష్ట్ర నాయకులు డి జి నర్సింహా రావు




**ఉప్పల్, మార్చి 22 (నిఘా న్యూస్):** ఉప్పల్ నుండి నారపల్లి వరకు నిర్మిస్తున్న ఎలివేటెడ్ కారిడార్ పనులను వెంటనే పూర్తి చేసి ప్రజలకు అందించాలని, 2018 మొదలుపెట్టిన ఎలివేటెడ్ కారిడార్ పనులు 2025 వరకు పూర్తి కాకపోవడం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పనితీరుకు సిగ్గుచేటు అని సిపిఎం రాష్ట్ర నాయకులు నర్సింహా రావు అన్నారు. శనివారం సిపిఎం ఆధ్వర్యంలో ఎలివేటెడ్ కారిడార్ పనులను పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ సిపి ఐ (ఎం) మేడ్చల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చెంగిచెర్ల చౌరస్తా నుండి ఉప్పల్ రింగ్రోడ్ వరకు నిర్వహించి న సిపిఐఎం పాదయాత్ర ముగింపు సందర్భంగా సిపిఎం రాష్ట్ర కమిటీ నాయకులు నర్సింహారావు, సిపిఎం మేడ్చల్ జిల్లా కార్యదర్శి సత్యం, జిల్లా కార్యదర్శ వర్గ సభ్యులు కోమటి రవి, చంద్ర శేఖర్, అశోక్ ఎం.వినోద, శ్రీనివాస్, రాజ శేఖర్, జె వెంకన్న సృజనతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఉప్పల్ రింగ్ రోడ్డులో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర కమిటీ నాయకులు నర్సింగరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంపై చిన్న చూస్తుంది అన్నారు. ప్రజల ప్రాణాలతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చెలగాటమాడుతున్నాయని మండిపడ్డారు. నిత్యము ఉప్పల్ నుండి నారపల్లి వరకు ట్రాఫిక్ సమస్యతో ప్రజలు ఇబ్బందులు గురవుతున్న పాలకులు పట్టించుకొక పోవడం దుర్మార్గమన్నారు. స్థానిక ఎంపీ ఈటల రాజేందర్ కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ముఖ్య మంత్రి దృష్టి సారించి వెంటనే సమస్య పరిష్కరించుకుంటే సిపిఎం ఆధ్వర్యంలో పోరాటాలు ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్, రామంతపూర్ ఘట్కేసర్ హబ్సిగూడ సిపిఐఎం కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఫారం పాండ్ పనులను ప్రారంభించిన గంగారావు

**బెల్లంకొండ, మార్చి 22 (నిఘా న్యూస్):** మండలంలోని చంద్రాజుపాలెం గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సేద్యపు నీటికుంట(ఫారం పాండ్) శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా మండల బీసీ సెల్ అధ్యక్షుడు గుంజ గంగారావు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం అంటేనే అభివృద్ధి ముందు చూపుకు నిదర్శనం అని, పెదకూరపాడు నియోజవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ చేస్తున్న అభివృద్ధికి తోడుగా మండలంలో అభివృద్ధి కార్యక్రమాలు తనుకోడా పాల్గొనటం చాలా ఆనందంగా ఉందని అన్నారు. నీరు ప్రకృతిలో ఉన్న సమస్త జీవులకు ప్రాణాధారమని మనిషి జీవించడానికి గాలి ఎంత అవసరమో నీరు కూడా అంతే అవసరం అన్నారు నీరే లేకపోతే పచ్చని చెట్లు, పారే నదులు, జీవులు, మహాసముద్రాలు ఏమీ ఉండవు అన్నారు. అమూల్యమైన నీటి విలువను తెలుసుకోవడానికి నీటిని వృధా చేయకుండా అవగాహన కల్పించడానికి ఐక్యరాజ్యసమితి 1993 నుంచి ప్రతి సంవత్సరం మార్చి 22న



అంతర్జాతీయ జల దినోత్సవంగా గుర్తించిందన్నారు. నీటినీ వృధా చేయటం దారుణం నీటి వనరులను వ్యర్థాలతో కలుషితం చేయటం సమంజసం కాదాని నీటి సంరక్షణలో భాగంగా ఉన్న నీటిని సద్వినియోగం చేసుకోవటం, వృధాను అరికట్టడం, పొదుపుగా వాడటం, పునర్వినియోగం తదితరాలన్నింటికీ ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉంది అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ మహేంద్ర గ్రామ పార్టీ అధ్యక్షులు ఓర్చు రాంబాబు తమ్మిశెట్టి వెంకటగిరి తదితరులు పాల్గొన్నారు.

# గంగమ్మ గుడి పెండింగ్ పనుల పూర్తికి టిటిడి అదనపు నిధులుః

## బోర్డ్ చైర్మన్, ఎమ్మెల్యే వెల్లడి..

**తిరుపతి, మార్చి 22 (నిఘా న్యూస్):** తాతయ్యగుంట గంగమ్మ గుడి పునర్నిర్మాణ పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేస్తామని టిటిడి బోర్డ్ ఛైర్మన్ బిఆర్ నాయుడు, ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు వెల్లడించారు. ఆలయ ఆవరణలో జరుగుతున్న పెండింగ్ పనులను వారు శనివారం ఉదయం పరిశీలించారు. పెండింగ్ పనుల వివరాలను ఈఓ జయకుమార్, ఆలయ,టిటిడి ఇంజినీరింగ్ అధికారులు ఛైర్మన్ బిఆర్ నాయుడు, ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులుకు వివరించారు. రెండు నెలల కిందట టిటిడి ఛైర్మన్ ను కలిసి గంగమ్మ గుడి ఆలయంలో పెండింగ్ పనుల పూర్తికి మూడు కోట్లా తొంభై లక్షల నిధులు కేటాయించాలని కోరినట్లు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. ఆలయంలో పెండింగ్ లో ఉన్న పోటు,ఆలయ ప్రాకారం పనులు, ముఖమండపం, మరుగుదొడ్ల నిర్మాణానికి నిధులు కావాలని కోరినట్లు ఆయన చెప్పారు. దీంతో ఛైర్మన్ బిఆర్ నాయుడు గంగమ్మ ఆలయాన్ని సందర్శించి పనులను పరిశీలించడంతో పాటు అమ్మవారిని దర్శించుకున్నారని ఆయన చెప్పారు. గంగజాతరను తిరుపతి వాసులు ఎంతో సాంప్రదాయబద్దంగా నిర్వహిస్తారని ఆయన చెబుతూ గత ప్రభుత్వ పాలనలో ఇష్టారీతిన నిర్వహించారని ఆయన విమర్శించారు. గంగమ్మ ఆలయ పెండింగ్ పనుల పూర్తికి ప్రతిపాదనలు అందాయని వీటిపై ఈ నెల 24వ తేదీ బోర్డు మీటింగ్ లో చర్చించి నిర్ణయం తీసుకుంటామని బోర్డ్ ఛైర్మన్ బిఆర్ నాయుడు తెలిపారు. ఇప్పటికే మొదటి విడతలో 3.75 కోట్లు ఆలయ అభివృద్ధికి ఇచ్చినట్లు ఆయన చెప్పారు. గంగజాతరను ఎంతో భక్తి భావంతో స్థానికులు జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోందని ఆయన తెలిపారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆలయ పనులు వేగవంతమైయ్యాయని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో శ్యాప్ చైర్మన్ రవి నాయుడు, యాదవ సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, టిటిడి బోర్డు సభ్యులు భానుప్రకాష్ రెడ్డి, డిప్యూటీ మేయర్ ఆర్సీ మునికృష్ణ, కార్పొరేటర్లు ఎస్కే బాబు,నరసింహ ఆచ్చారి, నరేంద్ర,సికేరేవతి,కల్పనా యాదవ్, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మబ్బు దేవనారాయణ రెడ్డి, దంపూరి భాస్కర్ యాదవ్, పులిగోరు మురళీ, మహేష్ యాదవ్, భరణి యాదవ్, హేమంత కుమార్ యాదవ్,దొడ్డరెడ్డి రామకృష్ణా రెడ్డి, దొడ్డరెడ్డి శ్రీనివాసుల రెడ్డి, జనసేన నగర అధ్యక్షులు రాజా రెడ్డి, సుధా,బాబ్జీ, సుభాషిణి, జిమ్ మురళీ, ఆముదాల వెంకటేష్, ఆకేపాటి సుభాషిణి, బీజేపీ తిరుపతి జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్, పొనగంటి భాస్కర్, వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు..

# వలస పక్షులు పదవులపై ఆశలు పెట్టుకోవద్దు

## కష్టపడ్డ కార్యకర్తలకే అధ్యక్ష పదవులు

## డీసీసీ ఉపాధ్యక్షులు మల్యాల సుజిత్

**గన్నేరువరం, మార్చి 22 (నిఘా న్యూస్):** కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ లో దశాబ్ద కాలం పాటు నుండి కష్టపడుతున్న కార్యకర్తలు ఎందరో ఉన్నారని, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులుగా మానకొండూర్ శాసన సభ్యులు డా.కవ్వంపల్లి సత్యనారాయణ విశిష్ట సేవలు అందిస్తున్నారని, రాష్ట్ర స్థాయిలో అన్ని జిల్లాల అధ్యక్ష స్థానం మార్పు సాధారణ విషయమని అన్నారు. కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మల్యాల సుజిత్ కుమార్. గన్నేరువారం మండలంలో పత్రికా సమావేశంలో మాట్లాడుతూ మీడియాలో జిల్లా అధ్యక్ష స్థానం పై వస్తున్న వార్తలపై మాట్లాడారు. ఎలాంటి అపోహలు లేకుండా గ్రామ మండల స్థాయి కార్యకర్తలకు తగిన గుర్తింపు తొందరలో లభిస్తుందని, రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్ పదేళ్ల విశిష్ట సేవలు అందించిన వారిని క్యాటగిరి ఏ లో, అసెంబ్లీ ఎన్నికలముందు పార్టీ లో చేరి అధికారం లోకి రావడానికి తోడ్పాటు నిచ్చిన వారిని క్యాటగిరి బి లో, అధికారం వచ్చిన తరువాత పార్టీలో చేరిన వారిని కేటగిరి సి లో చేర్చడం జరుగుతుందని, పార్టీ



పదవులు నామినేటెడ్ పదవులు వాటికి అనుగుణంగా ఇవ్వడం జరుగుతుందని, కాబట్టి కార్యకర్తలు అధైర్యపడొద్దని తెలిపారు. వలసలు పార్టీలో ఉంటాయని కానీ జిల్లా అధ్యక్ష పదవిపై వలస వాదులు ఆశలు పెట్టుకోవద్దని సూచించారు. గౌరవ మంత్రులు పొన్నం ప్రభాకర్ , దుద్దిళ్ల శ్రీధర్ బాబు , శాసన సభ్యులు పరిస్థితులని చక్కబెట్టే పనిలో ఉన్నారని, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ నేతృత్వంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని అలాగే పార్టీలో జోడు పదవులు ఉండొద్దనే తీర్మానానికి అనుగుణంగానే నియామకాలు జరుగుతాయని సుజిత్ కుమార్ స్పష్టం చేశారు.

# సంస్థాగత ఎన్నికలే లక్ష్యంగా కార్యాచరణ

## ప్రజా సంఘాల సమావేశంలో బాగం

**ఖమ్మం, మార్చి 22 (నిఘా న్యూస్):** సంస్థాగత బలోపేతమే లక్ష్యంగా కార్యాచరణ రూపొందించుకుని ముందుకు సాగాలని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు పిలుపునిచ్చారు. ప్రజా సంఘాల మండల, జిల్లా మహాసభలను సకాలంలో పూర్తి చేయాలని ఆయన కోరారు. ప్రజా సంఘాల జిల్లా బాధ్యులు,పట్టణ, నగర కార్యదర్శుల సంయుక్త సమావేశం శనివారం స్థానిక సిపిఐ కార్యాలయంలో జరిగింది. శింగు నర్సింహారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో హేమంతరావు మాట్లాడుతూ,గ్రామస్థాయి నుంచి ప్రజా సంఘాల నిర్మాణం చేపట్టాలన్నారు. ఏప్రిల్ చివరి నాటికి అన్ని ప్రజా సంఘాల మహాసభలను పూర్తి చేయాలన్నారు. ఈ ఏడాది సిపిఐ శత వసంత ఉత్సవాలు జరుగుతున్నాయని శత వసంత ఉత్సవ జాతీయ స్థాయి ముగింపు సభ ఖమ్మంలోనే జరగనున్నందున పార్టీ మహాసభలను కూడా త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. గ్రామస్థాయిలో సమస్యలను గుర్తించి సమస్యల పరిష్కారం కోసం ఆందోళన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. రైతుల, వ్యవసాయ కార్మికుల సమస్యలు అపరిష్కృతంగా ఉన్నాయని పాలకులు గ్రామీణ ప్రాంత సమస్యలపై దృష్టి సారించడం లేదన్నారు. వ్యవసాయ




రంగంపై ఆధారపడిన కుటుంబాలు ఆర్థికంగా చితికి పోతున్నాయని హేమంతరావు ఆవేదన వ్యక్తం చేశారు. యువజన విద్యార్థులు పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలపై సమరశీల పోరాటాలకు సన్నద్ధం కావాలన్నారు. డిసెంబర్ 26న జరిగే శత వసంత ఉత్సవ ముగింపు సభకు జిల్లా నుంచి రెండు వేల మంది జనసేవాదళ్ కార్యకర్తలను తయారు చేయాలని ఈలోపు జిల్లా వ్యాప్తంగా శిక్షణా శిబిరాలను ఏర్పాటు చేయాలని హేమంతరావు తెలిపారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్రెడ్డి, యర్రాబాబు, ఏపూరి లతాదేవి, కొండపర్తి గోవిందరావు, సిద్దినేని కర్ణకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఎండాకాలంలో కంటి ఎలర్జీ నివారణ జాగ్రత్తలు పాటించాలి

## కంటి వైద్య నిపుణులు డాక్టర్.ఎ.సవిత



**హైదరాబాద్, మార్చి 22 (నిఘా న్యూస్):** ఎండాకాలంలో అధిక ఉష్ణోగ్రతల కారణంగా కంటి సమస్యలు ఏర్పడతాయని కంటి వైద్య నిపుణులు డాక్టర్ ఎ. సవిత వెల్లడించారు. అధిక ఉష్ణోగ్రతలు, వాయు కాలుష్యం వంటివి కండ్లపై తీవ్ర ప్రభావం చూపుతాయని పేర్కొన్నారు. వాతావరణ మార్పుల వలన చిన్నారులలో, వయసు పైబడిన వారిలో వైరల్ వ్యాధులు సోకే అవకాశం ఉంటుందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నగరంలోని కింగ్ కోటి హైదరాబాద్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలోని కంటి వైద్య విభాగంలో కంటి అనారోగ్య సమస్యలతో ఆసుపత్రికి సందర్శించిన ప్రజలకు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజేంద్రనాథ్ ఆధ్వర్యంలో తనతోపాటు కంటి వైద్యాధికారులు నాణ్యమైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని వివరించారు. కంటి ఎలర్జీని అనుసరించి అవగాహన కల్పించారు. ఎండాకాలంలో వాయు కాలుష్యం కారకాల స్థాయి పెరగడం వలన కళ్ళలో ఇబ్బంది పెట్టడం వలన, కళ్ళు ఎర్రబడడం, దురద పెట్టడం, కళ్ళలో మంట,కళ్ళ నుండి నీరు కారడం వంటివి సంభవిస్తాయని పేర్కొన్నారు. ఎండాకాలంలో కంటి సంరక్షణ విషయంలో, కంటి ఎలర్జీ బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఎండల బారిన పడకుండా ఉండడం, తప్పని పరిస్థితుల్లో ఎండలో వెళ్ళవలసి వస్తే కంటి అద్దాలు ధరించడం, కంటి సమస్యలు ఏవైనా కనిపించినప్పుడు వెంటనే నేత్ర వైద్యులను సంప్రదించి కంటి పరీక్షలు చేయించుకుని, డాక్టర్ల సూచనల ప్రకారం వైద్య సేవలు పొందాలని కోరారు. కంటి సంరక్షణ విషయంలో అందరూ జాగ్రత్తలు పాటించి కళ్లను ఆరోగ్యంతో పాటు సురక్షితంగా కాపాడుకోవాలని ఆకాంక్షించారు.

# మధిరలో పేకాట రాయుళ్ల అరెస్టు




**మధిర, మార్చి 22 (నిఘా న్యూస్):** మధిర పట్టణంలో శనివారం విశ్వసనీయ సమాచారం మేరకు మధిర పోలీసులు పేకాట స్థావరాలపై దాడులు నిర్వహించి పేకాటరాయుళ్లను పట్టుకుని అరెస్టు చేసినట్లు మధిర ఎస్ హెచ్ ఓ రిత్విక్ సాయి తెలిపారు. మధిర పట్టణంలోని ముస్లిం కాలనీలో పేకాట ఆడుతున్న ఆ పేకాట స్థావరం పై పోలీసులు దాడి చేసి పేకాట రాయుళ్లను పట్టుకొని, పేకాట ఆడుతున్న సదరు వ్యక్తుల నుంచి రూ.4140 రూపాయల నగదును స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ దాడుల్లో పోలీస్ సిబ్బంది కొండ,శివ,మల్లికార్జున్ పాల్గొన్నారు.

# సదరన్ క్యాంపు ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్



**ఖమ్మం, మార్చి 22 (నిఘా న్యూస్):** సదరం క్యాంప్ నిర్వహణ సమయంలో దివ్యాంగులకు అవసరమైన వసతులను కల్పించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సదరం క్యాంప్ ల కోసం జిల్లా ప్రధాన ఆసుపత్రి వద్ద చేయవలసిన ఏర్పాట్లను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, శిక్షణా కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠతో కలిసి పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్‌మాట్లాడుతూ,దివ్యాంగులకు అందించే యూ.డి.ఐ.డి. కార్డులు మన రాష్ట్రంలో మాత్రమే కాకుండా ఇతర రాష్ట్రాలలో కూడా ఉపయోగపడతాయని, నూతనంగా యూ.డి.ఐ.డి. కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న దివ్యాంగులకు ఆసుపత్రిలో నిర్ధారణ పరీక్ష కోసం సదరం స్లాట్ బుకింగ్ చేసి సమాచారం అందించాలని అన్నారు. దివ్యాంగులు నిర్ధారణ పరీక్షల నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చినప్పుడు వారికి అవసరమైన వసతులు ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఆసుపత్రిలో వికలాంగత్వం నిర్ధారణ కోసం అవసరమైన వైద్యులు, పరికరాలు ఉండేలా చూడాలని, క్యాంపు సమయంలో దివ్యాంగులకు రిసెప్షన్ సెంటర్, కుర్చీలు, నీడ కోసం ఏర్పాటు, త్రాగునీరు, టాయిలెట్స్, ర్యాంప్ వంటి వసతులు కల్పించాలని అన్నారు. నిర్ధారణ పరీక్షలు అనంతరం ప్రతి దివ్యాంగుడినీ వైద్యులచే ధృవీకరించిన వైకల్య శాతంతో వివరాలను, దివ్యాంగులకు సంబంధించి ఇతర వివరాలు సంపూర్ణంగా యూ.డి.ఐ.డి.పోర్టల్‌లోనమోదుచేయాలనిఅన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సన్యాసయ్య, జిల్లాసంక్షేమఅధికారికె.రాంగోపాల్‌రెడ్డి,జిల్లాఆసుపత్రి సూపరింటెండెంట్ డా.కిరణ్ కుమార్, వైద్య శాఖ ఇఇ ఉమామహేశ్వర రావు, డిప్యూటీ సూపరింటెండెంట్ డా.కిరణ్ కుమార్, డా.రాంబాబు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బలబద్రపురంలో పర్యటిస్తున్న వైద్య బృందాలు

## ఇంటింటికీ సర్వే చేసి వైద్య పరీక్షలు నిర్వహణ

**బిక్కవోలు, మార్చి 22 (నిఘా న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం బలబద్రపురం గ్రామంలో ప్రజలు క్యాన్సర్ వ్యాధి బారిన పడడంతో స్థానిక ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అసెంబ్లీలో ఆవేదన వ్యక్తం చేసిన విషయం విధితమే అయితే అంతటితో ఆగకుండా సంబంధిత శాఖ మంత్రులను వైద్యాధికారులను కదిలించి బలబద్రపురం గ్రామంలో చర్యలు తీసుకునే విధంగా చేశారు అందులో భాగంగా శనివారం బలబద్రపురం గ్రామంలో వైద్య బృందాలు ఇంటింటికి సర్వే చేసే కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలోని ప్రజలు గత రెండు సంవత్సరాలుగా క్యాన్సర్ వ్యాధి బారిన పడుతున్నారన్న విషయం వెలుగులోకి రావడం, అదే సమయంలో కిడ్నీ సంబంధిత వ్యాధులతో కూడా ప్రజలు ఇబ్బంది పడుతున్నారన్న సంగతి కూడా వెలుగులోకి వచ్చిందని నిన్నటి రోజున గ్రామంలోని నలుగురు చిన్న పిల్లలకు అతి అరుదైన కాలేయ సంబంధిత వ్యాధి రావడం అనేది ఆందోళన చెందవలసిన విషయమని వారిలో ఒక బాలుడికి లివర్ ట్రాన్స్ పర్టేషన్ జరిగిందని అతని తల్లిదండ్రులు రూ.75 లక్షలు ఖర్చు చేసారని మరో ముగ్గురు చిన్న పిల్లలు అదే రకమైన వ్యాధితో ఇబ్బంది పడుతున్నారని ఆ ఒక్క గ్రామంలో ఇన్ని రకాల వ్యాధులు ఎందుచేత ప్రబల్లుతున్నాయి దీనికి కారణం జలకాలుష్యమా వాయు కాలుష్యమా లేక వేరే కారణం ఏదైనా ఉందా? అనేది గుర్తించాల్సిన భాధ్యత ప్రభుత్వంపై ఉంది. దీనికి మూల కారణం వెలికితీయాలనేది నా తపన అనిఈ విషయం నాకు తెలిసిన వెంటనే ప్రత్యేకమైన శ్రద్ద వహించడం జరిగిందని ఈరోజు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అంతా బలభద్రపురంలో మెడికల్ క్యాంపు రన్ చేయడం జరుగుతా ఉంది. ఇరవై బృందాలుగా



ఏర్పడి ఇంటింటికీ సర్వే చేసి వైద పరీక్షలు చేసి వ్యాధి నిర్ధారణ కోసం గ్రామంలో పర్యటనలు చేస్తున్నారని అంతేకాకుండా జిఎస్ఎల్ మెడికల్ కాలేజ్, స్వతంత్ర కేన్సర్ హాస్పిటల్ సహకారం కూడా కోరడం జరిగిందని ప్రభుత్వానికి కూడా ముగ్గురు ఆంకాలజిస్ట్ ల సపోర్ట్ ఇవ్వడం జరిగిందని జిఎస్ఎల్ హాస్పిటల్ వారి మొబైల్ కేన్సర్ స్క్రీనింగ్ టెస్ట్ వాహనాన్ని మొదటివారంలో నాలుగైదు రోజుల పాటు బలభద్రపురంలో ఉపయోగించడావికి నిర్ణయం తీసుకోవడం జరిగిందని. ప్రజలందరికీ సంపూర్ణంగా పరీక్షలు స్వతంత్ర హాస్పిటల్ ఆధ్వర్యంలో చేసేలా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇవన్నీ వ్యాధి బారిన పడిన వారిని కాపాడటం కోసం తీసుకుంటున్న చర్యలు అయితే అసలు బలభద్రపురం మరియు చుట్టుప్రక్కల రెండు మూడు గ్రామాలు ఎందుకు ఈ వ్యాధి బారిన పడుతున్నాయో శోధించవలసిన అవసరం ఉందని నిన్న నేను పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఛైర్మన్ తో మాట్లాడటం జరిగిందని వెంటనే వారు పొల్యూషన్ బోర్డు అధికారులను పంపించి జలకాలుష్యం, వాయు కాలుష్యం మరియు ఇతర కాలుష్యాలకు సంబంధించి అధ్యయనం చేయవలసిందిగా తగు ఆదేశాలిచ్చారని త్వరలోనే నిపుణుల కమిటీ వస్తుందని అన్ని విధాలుగా విచారణ చేసి నివేదికను ప్రభుత్వానికి ఇచ్చి ప్రభుత్వం ద్వారా నివారణ కోసం చర్యలు తీసుకోవడం జరుగుతుందని ప్రజల ఆందోళన చెందవలసిన అవసరం లేదని ఆయన అన్నారు. అధికారులకు ఒక్కటే విజ్ఞప్తి చేస్తున్నా దయచేసి తప్పుడు నివేదికలు ఇవ్వకండని సాక్షాత్తూ ఆ గ్రామంలో గత ఆరేడు మాసాల కాలంలో పది నుండి పన్నెండు కుటుంబాలలోని వ్యక్తులు కేన్సర్ తో మరణిస్తే స్వయంగా నేను వారి కుటుంబాలను పరామర్శించడానికి వెళ్ళడం జరిగిందని. మరి మీరు మూడే ఉన్నాయి ఆరే ఉన్నాయని నివేదికలు ఎలా ఇస్తారని ఆయన ప్రశ్నించారు. మీరు పీహెచ్సీ లలో లెక్కలు మాత్రమే తీసుకుని ప్రభుత్వానికి లెక్కలు చెప్పి ప్రైవేటు ఆసుపత్రిలలో చేరిన వారి లెక్కలు వదిలేయడం ప్రభుత్వాన్ని తప్పుదారి పట్టించడం కాదా అని ఆయన ప్రశ్నించారు. నిన్న జిల్లా ఆరోగ్య శాఖ అధికారుల నివేదిక చూసి కమీషనర్ ఆశ్చర్యపోయి నాతో మాట్లాడటం జరిగిందని. వారికి అసలు సంగతి చెప్పి ప్రజలు అనుమానిస్తున్న సంఖ్య కాకపోయినా కనీసం యాభై మంది కేన్సర్ బారిన పడినా సరే అది కూడా పెద్ద సంఖ్యే అని తప్పనిసరిగా మనం చర్యలు తీసుకోవలసిన అవసరం ఉందని వారికి చెప్పడం జరిగిందన్నారు. వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ త్వరలోనే క్యాన్సర్ స్క్రీనింగ్ కి సంబంధించిన నోడల్ టీమ్ ని పంపుతానని హామీ ఇచ్చారని ఆఘమేఘాల మీద కూటమి ప్రభుత్వం సమస్యపై స్పందించింది. గత ప్రభుత్వ నిర్వాకంతో ఈ సమస్య పుట్టింది. దీన్ని సరిచేయడం కోసం నేడు మేము ముందుకు వచ్చామన్నారు ప్రజలందరూ దీనికి సహకరించాలి. పరీక్షలు చేయించుకోడానికి చిన్నతనంగా భావించవద్దని. సమాచారం గోప్యంగా ఉంచుతాం అని ప్రభుత్వం మీ వెంట ఉందని. ఎవరికి ఏ విధమైన వైద్య సహాయం అందించాలో ఆ విధంగా చర్యలు చేపడతాం అని. నేను వ్యక్తిగతంగానే ఈ విషయాన్ని ప్రత్యేక శ్రద్దతో పర్యవేక్షిస్తానని, ఏ అవసరం ఉన్నా వ్యక్తిగతంగా నేను హాజరై సహాయం అందిస్తానని ప్రజలకు ఆయన హామీ ఇచ్చారు.

# ఉపాధి కూలీల బకాయిలను చెల్లించాలి

● ఉపాధి కూలీలకు పే స్లిప్పులు అంద జేయాలి ● వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి సిర్పంగి స్వామి



**వలిగొండ, మార్చి 22(నిఘా న్యూస్):** వలిగొండ ఉపాధి కూలీలకు ఆరు వారాల నుండి రావలసిన పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలని, అందరికీ "పే స్లిప్పులు" అందించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సిర్పంగి స్వామి డిమాండ్ చేశారు. శనివారం మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలోని జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కూలీల సమస్యలను తెలుసుకొని ఆయన మాట్లాడుతూ గత ఆరు వారాల నుండి కూలీలు పనిచేసిన వారికి రావలసిన కూలీ డబ్బులను బకాయిలో పెట్టిందని వెంటనే పెండింగ్ బకాయిలను చెల్లించాలని, అదే విధంగా పే స్లిప్పులు రాకపోవడంతో కూలీలకు వేతనాలు ఎన్ని పడుతున్నాయో అర్థం కాని పరిస్థితులు ఉన్నాయని వెంటనే పే స్లిప్పులు అందించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం ఎండాకాలం సీజన్ ప్రారంభం కావడం వల్ల ఎండ తీవ్రత పెరిగిందని వెంటనే పని ప్రదేశాల్లో నీడ కోసం టెంటు, మంచినీటి వసతిని కల్పించాలని సమ్మర్ అలవెన్స్ లేకుండా గత ప్రభుత్వం తొలగించిందని వెంటనే సమ్మర్ అలవెన్స్ ను ప్రకటించి కూలీలకు అందించాలని డిమాండ్ చేశారు. వెంకటాపురం మధిర గ్రామంగా వేములకొండలో ఉన్న మత్స్యగిరి కాలనీ నుండి పనులకు రావడానికి సుమారు మూడు కిలోమీటర్లు కూలీలు నడవాల్సి వస్తున్నందున అదనంగా రవాణా చార్జీలు చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం గ్రామ ఉపాధి కూలీల కమిటీని 15 మందితో ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా జక్కల నరసింహ,కార్యదర్శిగా జాలవరమ్మ, ఉపాధ్యక్షులుగా చిలుముల సూర్యకళ, కొత్త కవిత,ఎలగందుల భాగ్య, సహాయ కార్యదర్శులుగా మొగిలిచర్ల లావణ్య, జక్కల రాములు, జక్కల మంజుల తోపాటు మిగతా వారిని కమిటీ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జీఎంపీఎస్ మండల నాయకులు కర్ణకంటి యాదయ్య, వ్యవసాయ కార్మిక సంఘం నాయకురాలు కంబాలపల్లి సరిత తదితరులు పాల్గొన్నారు.




## ప్రతి నీటి బిందు మనందరి ఆత్మ బంధువు

నీటి సంరక్షణ మనందరి బాధ్యత ఇంకుడు గుంతలను పర్యవేక్షించుకోవాలి

హబ్సిగూడ కార్పొరేటర్ కక్కిరేణి చేతన

**హబ్సిగూడ, మార్చి 22 (నిఘా న్యూస్):** నీటి సంరక్షణ మనందరి బాధ్యత అని హబ్సిగూడ కార్పొరేటర్ కక్కిరేణి చేతన పేర్కొన్నారు. శనివారం డివిజన్ పరిధిలోని వసంత విహార్ కాలనీలో ఇంకుడు గుంతలను కార్పొరేటర్ పరిశీలించారు. ఇంకుండు గుంతలలో పేరుకు పోయిన చెత్తాచెదారాన్ని తొలగించి ఇసుక, కంకర, వేసి వర్షపు నీరు, భూగర్భంలోకి వెళ్లేలా తగిన ఏర్పాట్లు చేసుకోవాలని కాలనీవాసులకు సూచించారు. రానున్న రోజుల్లో వర్షపు నీరు భూమిలోకి సాఫీగా వెళ్లేందుకు ఇంకుండు గుంతలను నిర్మించుకోవాలని నీటి సంరక్షణ మన అందరి బాధ్యత అన్నారు ప్రతి నీటి బిందువు -మన ఆత్మబంధువు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జలమండలి డిజిఎం రజినీకాంత్,ఏ.ఈ. శ్రీలత, బిజెపి నాయకులు సంజయ్ పటేల్, రంగ రవి, హేమంత్ పటేల్, తదితరులు పాల్గొన్నారు.

## బీసీ బిల్లు ఆమోదం కోసం కేంద్రంపై ఒత్తిడి

రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య



**హైదరాబాద్, మార్చి 22 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని చేసిన తీర్మానం పార్లమెంటులో ఆమోదం పొందేలా భవిష్యత్ కార్యాచరణ కోసం కాచిగూడ లో బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం అధ్యక్షతన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జాతీయ బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య, జాతీయ బీసీ సంక్షేమ సంఘం కార్యదర్శి వడ్డేపల్లి హనుమంతు, బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## బస్సు కింద పడి పదవ వతరగతి విద్యార్థి మృతి

**శేరిలింగంపల్లి, మార్చ్ 22 (నిఘా న్యూస్):** పదవ తరగతి విద్యార్థిని ఆర్టీసీ బస్సు చక్రాల కింద పడి మృతి చెందిన సంఘటన గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గచ్చిబౌలి టి ఎన్ జీవో కాలనికి చెందిన ప్రభాతి ఛత్రియ (16) పదవ తరగతి చదువు తున్నది. కాగా పరీక్షల నిమిత్తం గచ్చిబౌలిలో పదవ తరగతి పరీక్ష రాయడానికి తన అన్న సుమన్ ఛత్రియ ద్విచక్ర వాహనంపై గచ్చిబౌలి వెళ్లి పరీక్ష రాసి తిరిగి ఇంటికి వస్తున్న తరుణంలో గచ్చిబౌలి ఫ్లై ఓవర్ పై ఆర్టీసీ బసు చక్రాల కింద పడి ప్రభాతి ఛత్రియ మృతి చెందాగా సుమన్ చాత్రియాకు త్రీవ గాయల అయ్యాయి. గాయలకు గురైన సుమన్ దగ్గరలోని ఆసుపత్రి తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందిన బాలికను ప్రభుత్వ ఆసుపత్రి తరలించి కేసు నమోదు చేసుని ధర్యాప్తు చేస్తున్నారు.

## తునికాకు డబ్బులను కాజేసిన ఫారెస్ట్ అధికారి అరెస్టు

ఏటూరు నాగారం ఏ.ఎస్పీ శివం ఉపాధ్యాయ వెల్లడి



**ఏటూరునాగారం, మార్చి 22 (నిఘా న్యూస్):** మండల కేంద్రంలో గతంలో ఫారెస్ట్ రేంజ్ అధికారిగా కన్నాయిగూడెం,ఏటూరు నాగారం ఇన్చార్జి రేంజ్ అధికారిగా పనిచేసిన బాలరాజు తునికాకు కూలీల బోనస్ డబ్బులు 2 లక్షల 70 వేల రూపాయలు కాజేసి అవినీతి అక్రమాలకు పాల్పడినట్లు స్థానిక ఫారెస్ట్ అధికారులు ఏటూరు నాగారం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడంతో పోలీసులు విచారణ చేపట్టి శనివారం బాలరాజును అరెస్ట్ చేసి కోర్టుకు తరలించారు. ఈ సందర్భంగా ఏఎస్పీ శివం ఉపాధ్యాయ మాట్లాడుతూ రేంజ్ అధికారిగా గతంలో విధులు నిర్వహిస్తున్న బాలరాజు అవుట్ సోర్సింగ్ సిబ్బంది అకౌంట్లో నగదు తునికాకు బోనస్ డబ్బులు పడడంతో ఇట్టి డబ్బులు డ్రా చేయించుకొని తన స్వంతానికి వాడుకొని అక్రమాలకు పాల్పడినట్లు నిర్ధారణ కావడంతో ఫారెస్ట్ రేంజి అధికారి ఫిర్యాదు మేరకు బాలరాజును అదుపులోకి తీసుకొని విచారించి కేసు నమోదు చేసి కోర్టుకు తరలించడం జరిగిందని, ఎవరైనా అవినీతి అక్రమాలకు పాల్పడితే చూస్తూ ఊరుకునేదే లేదని,ఎంతటి వారైనా చర్యలు తప్పవని ఏ ఎస్పి శివం ఉపాధ్యాయ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏటూరు నాగారం సిఐ అనుముల శ్రీనివాస్, ఎస్సై తాజుద్దీన్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అకాల వర్షంతో పంట నష్టం

పంట పొలాలను పరిశీలించిన కేంద్ర మంత్రి బండి



**కరీంనగర్, మార్చి 22(నిఘా న్యూస్):** శుక్రవారం రాత్రి కురిసిన అకాల వర్షాలతో ఉమ్మడి కరీంనగర్, ఉమ్మడి ఆదిలాబాద్ ఉమ్మడి మెదక్ జిల్లాల్లో భారీగా పంట నష్టం జరిగింది. పంట నష్టంపై రైతులతో మాట్లాడిన బండి సంజయ్, రాష్ట్ర పభుత్వం ఇకనైనా నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కోరారు.యుద్ధ ప్రాతిపదికన రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో పంట పొలాలను పరిశీలించి, వారం రోజుల్లో పంట నష్టంపై అంచనా వేసి రైతులకు పరిహారం అందించాలని కేంద్రమంత్రి బండి విజ్ఞప్తి చేశారు.

## బ్లాక్‌లో ఐపీఎల్ టికెట్ల అమ్మకాలు

ఓ వ్యక్తిని అరెస్టు చేసిన పోలీసులు




**ఉప్పల్, మార్చి 22 (నిఘా న్యూస్):** ఐపీఎల్ - 2025 లో భాగంగా 18వ సీజన్ ఈ రోజు నుంచి ప్రారంభం కానుంది. అలాగే రెండో మ్యాచ్ లో సన్ రైజర్స్ హైదరాబాద్ , రాజస్థాన్ రాయల్స్ ఉప్పల్ స్టేడియంలో ఆదివారం మధ్యాహ్నం తలపడనున్నాయి. అయితే గత సీజన్లో ఫైనల్ వరకు చేరుకొని రన్నరప్గా నిలిచిన హైదరాబాద్ జట్టు మ్యాచుల కోసం తెలుగు రాష్ట్రాల ఫ్యాన్స్ ఎంతగానో ఎదురు చూస్తున్నారు. ఈ క్రమంలో ఈ నెల 22, 27న జరిగే రెండు మ్యాచుల టికెట్లను ఆన్ లైన్, ఆఫ్ లైన్లో అందుబాటులో ఉంచగా గంటల వ్యవధిలోనే అన్ని టికెట్లు అమ్ముడు పోయాయి. దీంతో మొదటి మ్యాచ్ చూడాలని ఆశ పడిన వారికి టికెట్లు దొరక్కపోవడంతో భారీ డిమాండ్ ఏర్పడింది. ఈ డిమాండ్ ను క్యాచ్ చేసుకునేందుకు కొందరు కేటుగాళ్లు. బ్లాక్ లో టికెట్లను విక్రయిస్తున్నారు. ఉప్పల్ స్టేడియానికి టికెట్ల కోసం వచ్చి, వెళ్తున్న వారిని టార్గెట్ గా చేసుకొని భరద్వాజ్ ఉప్పల్ మెట్రో స్టేషన్ వద్ద తన వద్ద ఉన్న టికెట్లను అధిక ధరలకు బ్లాక్ టికెట్లు అమ్ముతుండగా ఎల్బీనగర్ ఎస్ఓటి పోలీసులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. భరద్వాజ్ అనే యువకుడిని పట్టుకొని అరెస్ట్ చేసి అతని నుంచి నాలుగు టికెట్లను పోలీసులు స్వాధీనం చేసుకొని ఉప్పల్ పోలీసులకు అప్పగించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. కాగా గత సంవత్సరం కూడా ఇలానే ముందుగానే టికెట్లను కొనుగోలు చేసిన కొంత మంది. బ్లాక్ లో టికెట్లను అమ్ముకునే ప్రయత్నాలు చేయగా, పోలీసులు వారిని పట్టుకొని బ్లాక్ టికెట్ల దందాను బట్టబయలు చేశారు

## ఇల్లందు బార్ అసోసియేషన్ ఎన్నికల్లో త్రిముఖ పోటీ



**ఇల్లందు, మార్చి 22 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ ఆదేశాలనుసారం ఇల్లందు కోర్టు నందు 2025-26 సంవత్సరానికి గాను న్యాయవాదుల ఎన్నికలకు నామినేషన్లు దాఖలైనవి. ముఖ్యంగా బార్ అసోసియేషన్ అధ్యక్ష పదవికి త్రిముఖ పోటీ నెలకొన్నది. అధ్యక్ష పదవికి నామినేషన్లు వేసిన వారిలో బి.రవికుమార్ నాయక్, కాంపల్లి ఉమామహేశ్వరరావు, కలవల సుధాకర్ రేసులో ఉన్నారు, ప్రధాన కార్యదర్శి పోటీకి కీర్తి కార్తిక్, సువర్ణపాక సత్యనారాయణ దొర, నామినేషన్లు దాఖలు చేసి రేసులో ఉన్నారు, కోశాధికారికి పోటీకి మూడు వినోద్, సపవత్ బన్సీలాల్, నామినేషన్లు వేసి రేసులో ఉన్నారు. వీరి భవితవ్యం ఈనెల 27న జరగబోయే బార్ ఎన్నికల్లో తేలనుంది. ఉపాధ్యక్షుడిగా ఎస్.కే.యం.డి.కాసిం, సంయుక్త కార్యదర్శిగా సిహెచ్. నవీన్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నికల్లో మొత్తం50 మంది లాయర్లు ఓటు హక్కు వినియోగించుకుంటున్నారు. ఎన్నికల అధికారులుగా సీనియర్ న్యాయవాదులు ఎన్. చెన్నకేశవరావు, దంతాల ఆనంద్ వ్యవహరిస్తున్నారు.

## సైకో వీరంగం.. రోడ్డుపై వెళ్లేవారిపై దాడి

పలువురికి గాయాలు

**హైదరాబాద్,మార్చి22(నిఘా న్యూస్):** రోడ్డుమీదపోయే వారిపై ఇష్టమొచ్చిన విధంగా ఓ సైకో దాడి చేసిన సంఘటన పోచారం ఐటీ కారిడార్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికుల వివరాల ప్రకారం.. ఐటీ కారిడార్ సూర్య ఆస్పత్రి వద్దకు ఓ సైకో చేరుకున్నాడు. కాసేపు రోడ్డుపక్కన సైలెంట్‌గా కూర్చున నిందితుడు ఒక్కసారిగా రోడ్డుపైకి దూకేశాడు. పార్క్ చేసి ఉంచిన కార్లను రాళ్లు, కర్రలతో ధ్వంసం చేశాడు. రోడ్డుపై వెళ్తున్న ప్రతి వారిపైనా ఏకంగా కత్తితో దాడి చేశాడు. సైకో దాడిలో పలువురికి తీవ్రగాయాలు అయ్యాయి. దీంతో స్థానికులు వారిని హుటాహుటిన ఆస్పత్రికి తరలించారు. అయితే పెద్దఎత్తున చేరుకున్న యువకులంతా అతన్ని పట్టుకునే ప్రయత్నం చేశారు. ఎంతకీ లొంగని సైకో వారికే చుక్కలు చూపించాడు. వెంటపడి మరీ యువకులను కత్తితో రక్తమ్మొచ్చేలా గాయపరిచాడు. ఎట్టకేలకు పట్టుకున్న స్థానికులు సైకోను చితకబాదారు. తాళ్లతో కట్టేసి పిడిగుద్దులు కురిపించాడు. దీంతో నిందితుడు స్పృహతప్పి పడిపోగా.. వెంటనే సమాచారాన్ని పోచారం సీఐ రాజు వర్మకు అందించారు. హుటాహుటిన అక్కడికి చేరుకున్న సీఐ నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# మార్క్ ఫేడ్ కేంద్రాలను ఏర్పాటు చేయాలి

● కేంద్రాల ద్వారా మొక్కజొన్న కొనుగోలు చేయాలి

● బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి



**మధిర, మార్చి 22(నిఘా న్యూస్):** మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను వెంటనే ఏర్పాటు చేయాలని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం స్థానిక బిజెపి నాయకులతో కలిసి సిరిపురం రెవెన్యూ పరిధిలోని పర్యటించిన ఆయన మొక్కజొన్న రైతులను కలుసుకొని వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అకాల వర్షాల భయంతో కేంద్రం ప్రకటించిన మద్దతు ధర కంటే తక్కువకే తమ పంటను అమ్ముకోవాల్సి వస్తున్నదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. 2000రూపాయలకే ప్రైవేటు వ్యక్తులు కొనుగోలు చేస్తున్నారని మార్క్ ఫేడ్ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తే కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న మద్దతు ధర రైతులకు వస్తుందని రైతులు శ్రీధర్ రెడ్డికి వివరించారు. రైతుల ఆవేదన విన్న బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్ రెడ్డి రైతుల పక్షాన మార్క్ఫెడ్ మేనేజర్ సునీతతో మాట్లాడి వెంటనే మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మద్దతు ధర ఇచ్చినా రాష్ట్ర ప్రభుత్వ అలసత్వం కారణంగా మద్దతు ధర రైతులకు అందడం లేదని వెంటనే జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని మార్క్ ఫేడ్ కేంద్రాల ద్వారా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలన్నారు. జిల్లాలో 1,10,000ఎకరాలకు పైగా మొక్కజొన్న సాగు చేశారని అకాల వర్షాల ప్రమాదం పొంచి ఉన్న నేపథ్యంలో అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేసి రైతులు నష్టపోకుండా సత్వరమే మొక్కజొన్న పంటను కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మధిర అసెంబ్లీ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరరావు, పాలేరు అసెంబ్లీ కన్వీనర్ సంతోష్ రెడ్డి, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు అనంత్ ఉపేందర్ గౌడ్, మధిర మండల నాయకులు పాపట్ల రమేష్, రైతులు పాల్గొన్నారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com